RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 335 పేజీలు - 08 శనివారం 25 అక్టోబర్ 2025


## రాజన్న హుండీ ఆదాయం రూ.2 కోట్ల 19 లక్షలు



**తొలి అక్షరం/వేములవాడ,అక్టోబర్24:** రాజరాజేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం భారీగా వచ్చింది. 36 రోజుల హుండీ ఆదాయం రూ.2 కోట్ల 19 లక్షల 35 వేల 165రూపాయలు వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. 124 గ్రాముల బంగారం, 10 కిలోల 500 గ్రాముల వెండి వచ్చినట్టు వెల్లడించారు.ఆలయ ఓపెన్ స్లాబ్ లో పోలీసు భద్రత నడుమ అధికారులు, సిబ్బంది హుండీ ఆదాయం లెక్కించారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని దర్శించుకునేందుకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్ గడ్ రాష్ట్రాల నుంచి వేలాది మంది తరలివస్తారు. ఆలయంలో స్వామి వార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. కోడె మొక్కులు చెల్లిస్తారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్?రెడ్డి 2024 నవంబర్? 20న శంకుస్థాపన చేశారు. తొలి విడతలో రూ.76 కోట్ల నిధులు మంజూరు చేయగా పనులు జరుగుతున్నాయి. అలాగే మూలవాగు బ్రిడ్జి నుంచి రాజన్న ఆలయం వరకు రూ.42 కోట్ల నిధులతో 80 ఫీట్ల రోడ్డు వెడల్పు పనులు చేపడుతున్నారు. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా డెవలప్? చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

# గమ్యస్థానం చేరకముందే ముగిసిన జీవితాలు

- ప్రైవేటు వోల్వో బస్సులో ఆహుతి అయిన 25 ప్రాణాలు
- తెల్లవారుజామున 3-10 గంటలకు జరిగిన సంఘటన
- సంఘటన స్థలంలో విచారణ చేపట్టిన హోం మంత్రి అనిత, డిజిపి హరీష్ గుప్తా, జిల్లా కలెక్టర్, ఎస్పీ








**తొలి అక్షరం/కర్నూలు అక్టోబర్ 24:-** మరి కొన్ని గంటల్లో గమ్యస్థానం చేరుకుంటామని హాయిగా కళ్ళు మూసి నిద్రపోయిన ప్రయాణికులు ఉన్నటుండి బస్సుకు నిప్పంటుకొని ఆ బస్సు మంటల్లోనే కాలి బూడిదయ్యారు... మరికొందరు ప్రమాదాన్ని గ్రహించి అత్యవసర ద్వారం పగలగొట్టి ప్రాణాలతో బయటపడ్డారు శుక్రవారం ఉదయం 3:10లకు జరిగిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ నుండి బెంగళూరుకు బయలుదేరిన కావేరి ట్రావెల్స్ ప్రైవేట్ వోల్వో బస్సు కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద బైకును ఢీకొని తీవ్రంగా మంటలు చెల్లరేగాయి. బస్సు డ్రైవర్, కండక్టర్ దిగి బస్సు కింద పడ్డ స్కూటర్ను తీసేందుకు ప్రయత్నించగా భీకరస్థాయిలో మంటలు చెల్లరేగాయి. ప్రమాదం జరిగిందని గ్రహించిన బస్సులోని మిగతా2లో...

## జంగిల్ రాజ్‌పై వందేళ్లయినా చర్చిస్తారు



- ఆర్జెడి గత పాలనపై మోడీ ఘాటు వ్యాఖ్యలు

**తొలి అక్షరం/పాట్నా, అక్టోబర్ 24:** బిహార్‌లో ఆర్జేడీ 'జంగల్ రాజ్'పై మరో వందేళ్లయినా చర్చ జరుగుతూనే ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ మిగతా2లో...

## కర్నూలు బస్సు దుర్ఘటనపై చంద్రబాబు సీరియస్



2లో

ప్రమాదానికి నిర్లక్ష్యం కారణమైతే చర్యలు తప్పవు

అధికారులు, మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్

బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీపై చర్యలకు ఆదేశం

## ఆస్ట్రేలియాలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన




**విక్టోరియా పార్లమెంట్ సందర్శన**

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్24:** ఆస్ట్రేలియాలో తెలంగాణ ఐటీ పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా విక్టోరియా పార్లమెంట్‌ను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబుకు లెజిస్లేటివ్ కౌన్సిల్ గవర్నమెంట్ విప్ లీ తార్లామిస్, పార్లమెంటరీ సెక్రటరీ షీనా వాట్ ఘన స్వాగతం మిగతా2లో...

# జూబ్లీహిల్స్ బరిలో 58మంది అభ్యర్థులు

- తుది జాబితా ప్రకటించిన ఎన్నికల అధికారి
- నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్24:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక బరిలో అభ్యర్థుల తుది జాబితా ఖరారైంది. నవంబర్ 11న పోలింగ్ జరిగే ఉప ఎన్నికలో 58 మంది అభ్యర్థులు పోటీపడుతున్నట్టు రిటర్నింగ్ అధికారి సాయిరాం ప్రకటించారు. మొత్తం 211 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 81 మంది అభ్యర్థులు అర్హత పొందారు. మిగతా2లో...

## గురుపురబ్ ఉత్సవానికి సిఎం రేవంత్‌కు ఆహ్వానం



2లో

# సెక్యూరిటీ లేకుండా చిక్కడపల్లికి రాగలవా..?

- నిరుద్యోగుల ప్రశ్నలకు సమాధానం చెప్పగలవా
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గట్టిగా బుద్ధి చెప్పాలి
- బాకీ కార్డు విడుదల సందర్భంగా హరీష్ విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్24:** సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే పోలీసులు లేకుండా ఒక్కసారి అశోక్‌నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి రావాలని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. బట్టలూడదీసి ఊడగొడుతారని అంటే ఘాటుగా హరీశ్‌రావు హెచ్చరించారు. కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. ఇచ్చిన మాట నిలుపుకో అని బాకీ కార్డులు రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాయి. ఎన్నికల ముందు వేడుకున్నడు, వాడుకున్నడు. అధికారంలోకి వచ్చాక వదిలేసారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో అశోక్ నగర్, సరూర్ నగర్ స్టేడియంలో మీటింగులు పెట్టించారు. ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అని మాయ మాటలు చెప్పారు. మోసం చేసారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు గానీ, రెండు నెలల ముందే మద్యం నోటిఫికేషన్లు ఇచ్చిండు. జాబ్ క్యాలెండర్ అని జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేసారు. జాబ్ క్యాలెండర్‌లో చెప్పినట్లు మిగతా2లో...

## తమిళనాడులోనూ 'సర్'.. హైకోర్టుకు తెలిపిన ఈసీ




2లో

# అంగన్‌వాడీ కేంద్రాలకు సక్రమంగా సరకులు

**- సంక్షేమశాఖ అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు**



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్24:** అంగన్వాడీ కేంద్రాలకు సరకుల సరఫరా నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని మంత్రి సీతక్క ఆదేశించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి సీతక్క శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. పాలు, గుడ్లు, పప్పు, మంచి నూనే, బాలామృతం, మురుకులు, బియ్యం సరఫరాపై జిల్లాల వారిగా మంత్రి సీతక్క సమీక్ష చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో అమలవుతున్న పథకాల ప్రగతిని మంత్రి సీతక్క సమీక్షించారు. పలు జిల్లాల్లో సరకుల సరఫరా ఆశించిన మేర లేకపోవడంపై కాంట్రాక్టర్లపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో మాదిరిగా మిగతా2లో...

# కర్నూలు ఘోర బస్సు ప్రమాదంపై వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రగాఢ సంతాపం

**తొలి అక్షరం/అమరావతి, అక్టోబర్ 24:** కర్నూలు ఘోర బస్సు ప్రమాదంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశా రు. ఈ ఘటన తనను ఎంతో కలిచి వేసిందని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైన ఘటనలో 19 మంది సజీవ దహనం అత్యంత విషాదకరమని అన్నారు.మృతుల కు టుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. క్షతగాత్రులకు రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్యం అందేలా చూడాలని, మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. **19 మంది సజీవదహనం..** కావేరి ట్రావెల్స్‌కు చెందిన వోల్వో బస్సు (DD01N 9490) హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తుండగా శుక్రవారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో కర్నూలు శివారు చిన్నటేకూరు సమీపంలో ఓ బైకును ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్రమంగా అవి బస్సు మొత్తానికి విస్తరించడంతో భారీగా అగ్నికీలలు చెలరేగాయి. చూస్తుండగానే బస్సు మొత్తం అగ్నికి ఆహుతైంది. అంతా నిద్రిస్తున్న సమయంలో ప్రమాదం జరగడంతో బస్సులో ఉన్న 42 మందిలో 19 మంది సజీవదహనమయ్యారు. మిగతా ప్రయాణికులు ఎమర్జెన్సీ డోర్ నుంచి బయటపడ్డారు. సమాచారం పోలీసులు, ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే అప్పటికే బస్సు పూర్తిగా దగ్ధమైంది. గాయపడిన వారిని కర్నూలు జీజీహెచ్‌కు తరలించారు. వారిలో ఎవరికీ ప్రాణాపాయం లేదని పోలీసులు తెలిపారు. ప్రమాదం తర్వాత ఘటనా స్థలం నుంచి ట్రావెల్స్ బస్సు డ్రైవర్, సిబ్బంది పరారయ్యారు. ప్రయాణికుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి చెందిన వారు ఉన్నట్లు సమాచారం.

# వేమూరి కావేరి ట్రావెల్స్ అక్రమాలు

### డయ్యూ డమన్లో రిజిస్ట్రేష్..ఆల్టరేషన్
### సీటింగ్ బస్సును స్లీపర్ బస్సుగా మార్పు
### తెలుగు రాష్ట్రాల్లో తిప్పుతూ దందా

**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 24:** కర్నూలు బస్సు ప్రమాద ఘటనలో 19 మందిని విగత జీవులుగా చేసిన వేమూరి కావేరి ట్రావెల్స్ అక్రమ బాగోతం తేటతెల్లం అయ్యింది. ఆ సంస్థ నిర్వహించిన ఈ బస్సు సీటింగ్ క్యారియరే కానీ స్లీపర్ సర్వీస్ కాదని తేలింది. వేమూరి కావేరి ట్రావెల్స్ పేరిట హైదరాబాద్, చెన్నై, బెంగళూరు విశాఖపట్నం రూట్‌లలో టూరిస్ట్ పర్మిషన్లతో పర్యాటక ప్రాంతాలకు బస్సులను తిప్పే సంస్థగా నమోదైంది. తెలంగాణకు చెందిన హెబ్రాన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ బస్సును 2018లో కొనుగోలు చేసి 2023 వరకు నిర్వహించింది. ఆ తర్వాత వేమూరి వినోద్ కమార్ ఈ బస్సును కొనుగోలు చేసి తీసుకుని కేంద్ర పాలిత ప్రాంతమైన డయ్యూ డామన్‌లో తిరిగి రిజిస్ట్రేషన్ చేశారు. ఇక్కడే వేమూరి కావేరి సంస్థ అక్రమానికి తెరలేపింది. తెలుగు రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేస్తే




అధికారులు కొంత కఠినంగా ఉంటారన్న అంచనాతో డయ్యూ డామన్‌లో చేశారు. వాస్తవానికి ఈ సంస్థ ప్రధాన కార్యాయం ప్రకాశం జిల్లా ఒంగోలులో ఉంది. డయ్యూ డామన్‌లో ఆల్ ఇండియా పర్మిట్ తీసుకున్న కావేరి ట్రావెల్స్ .. ఒడిశాలోని రాయగడలో అల్టేషన్, ఫిట్‌నెస్ చేయించుకున్నారు. రాయగడ అధికారులు అల్టేషన్, ఫిట్‌నెస్ మంజూరు చేసేటప్పుడు బస్సు సామర్థ్యం, సీటింగ్ వివరాలను స్పష్టంగా పొందుపరిచారు. కేవలం ప్రమాదానికి గురైన బస్సుకు 43 సీట్ల సీటింగ్ పర్మిషన్ మాత్రమే ఇచ్చారు. కానీ కావేరి ట్రావెల్స్ సంస్థ స్లీపర్ క్యారీయర్‌గా మార్చింది. ఇలా మార్చడం బస్సు సామర్థ్యాన్ని అధిగమించడమే. డయ్యూ డామన్‌లో సీటింగ్ సామర్థ్యం ఉన్న బస్సు రవాణా పన్ను ఒక్క సీటుకు రూ.450 మాత్రమే అదే స్లీపర్ సీటు అయితే రూ.800 అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ ఛార్జీలు చాలా ఎక్కువ. తెలుగు రాష్ట్రాల్లో ఒక్క సీటుకు రూ.4500 పన్ను చెల్లించాలి. అదే స్లీపర్ సీటుకు అయితే రూ.12వేల చొప్పును ప్రభుత్వానికి ట్యాక్స్ చెల్లించాలి. ఇలా ట్యాక్స్‌లను ఎగవేసేందుకే వేమూరి కావేరి ట్రావెల్స్ సంస్థ అక్రమ రిజిస్ట్రేషన్, ఆల్టేషన్ చేయించింది.

# జూబ్లీహిల్స్ బరిలో 58మంది అభ్యర్థులు

(మొదటి పేజీ తరువాయి)

వారిలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, పలువురు స్వతంత్రులు మొత్తం 23 మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా.. 58 మంది పోటీలో ఉన్నట్లు ఆర్వో వెల్లడించారు. ఇంత మంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి. 2009 ఎన్నికల్లో 13 మంది, 2014 ఎన్నికల్లో 21 మంది, 2018 ఎన్నికల్లో 18 మంది పోటీపడగా.. 2023లో జరిగిన ఎన్నికల్లో 19 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. వారిలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. అయితే, ఆయన మరణంతో ఉప ఎన్నిక రావడంతో ఈసారి పోటీలో ప్రధాన పార్టీలతోపాటు పెద్ద సంఖ్యలో స్వతంత్రులు, విద్యార్థి సంఘాల నాయకులు, రైతులు బరిలోకి దిగారు. పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలవ్వడం చర్చనీయాంశంగా మారింది. నామినేషన్ల పరిశీలనతోపాటు ఉపసంహరణ వరకు క్షణక్షణం ఉత్కంఠను రేకెత్తిస్తున్న ఈ ఉపఎన్నికలో చివరకు 58 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.పలువురు అభ్యర్థులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను తమ ఉద్యమానికి వేదికగా మలచుకు నేందుకు, తమ సమస్యలను ఫోకస్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వివిధ కారణాలు పేర్కొంటూ నామినేషన్లు దాఖలు చేశారు. దాఖలుకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు, ఇతరులు రూ.10 వేలు చెల్లించిమరీ నామినేషన్లు వేశారు. ప్రధానంగా ప్రాంతీయ రింగు రోడ్డు భూసేకరణ నిర్వాసితులు ప్రభుత్వ తీరును నిరసిస్తూ.. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వేశారు. 12 మంది ప్రస్తుతం రంగంలో ఉన్నారు. యాచారం ఫార్మాసిటీ భూ నిర్వాసితులు 10 మంది దాఖలు చేశారు. తగిన పరిహారం ఇవ్వలేదని, భూములు తిరిగి అప్పగిం చాలనేది వారి డిమాండ్. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకి స్తూ ఒక సామాజిక వర్గం తరఫున 10 మంది నామినేషన్ వేశారు. ఉద్యోగ నియామక ప్రకటనలు లేవని నిరసిస్తూ నిరుద్యోగ జేఏసీ తరఫున 13 మంది నామినేషన్లు సమర్పించారు. పింఛన్లు సక్రమంగా రావడం లేదని పెన్షన్‌దారుల తరఫున 9 మంది సీనియర్ సిటిజన్లు నామినేషన్లు వేశారు. తెలంగాణ ఉద్యమకారుల తరఫున ఒకరు సమర్పించారు. ఇదిలావుంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాను జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్ ప్రకటించారు. ఉపఎన్నికపై శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నియోజక వర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 2,08,561 మంది పురుషులు, 1,92,779 మంది మహిళలు. ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత జూబ్లీహిల్స్‌లో 2,383 మంది ఓటర్లు పెరిగారు. తనిఖీల్లో భాగంగా ఇప్పటి వరకు రూ.2.84 కోట్లు స్వాధీనం చేసుకున్నాం. రూ.3.69 లక్షల విలువ చేసే 512 లీటర్ల మద్యం పట్టుబడింది. ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు ఉన్నందున ఒక్కో పోలింగ్ బూ త్‌లో.. నాలుగు బ్యాలెట్ యూనిట్స్, ఒక వీవీ ప్యాట్ వినియోగిస్తాం అని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

# సెక్యూరిటీ లేకుండా చిక్కడపల్లికి రాగలవా..?

(మొదటి పేజీ తరువాయి)

ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చారా రేవంత్ రెడ్డి. 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ బోగస్. రాజీవ్ యువ వికాసం వికసించకముందే వాడి పోయింది. జూన్ 2 నాడు 5 లక్షల మంది నిరుద్యో గులకు యువ వికాసం కింద సాయం చేస్తం అన్నడు. మాటలు బోగస్ హామీలు బోగస్ అయ్యాయని హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించేందుకు మీ చేతిలో అవకాశం ఉంది. కొంత మంది నిరుద్యోగులు కూడా నామినేషన్లు వేసారు. కాంగ్రెస్ పార్టీని చిత్తుగా జూబ్లిహిల్స్‌లో ఓడించాలె. ఆనాడు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు బస్సు యాత్ర చేసారు. కాంగ్రెస్‌కు సురుకు పుట్టాలంటే జూబ్లీ హిల్స్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు నిరుద్యోగులు దండు కట్టాలె. నిరుద్యోగ యువకులే కాంగ్రెస్‌ను ఓడించారనే విషయం రాహుల్ గాంధీకి అర్థం కావాలె. తనతప్పు తాను తెలుసుకునేందుకు మనం కాంగ్రెస్‌ను ఓడించాలె అని హరీశ్‌రావు పిలుపు నిచ్చారు. విద్యా శాఖ మంత్రిగా, మున్సిపల్ మంత్రి గా, హోం మంత్రిగా, ముఖ్యమంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యాడని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శి ంచారు. కలెక్షన్ల మంత్రిగా, వసూళ్ల మంత్రిగా మాత్రం పాస్ అయిపోయిండు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. జీవో 29, జీవో 55పై నేను ఆనాడు అసెంబ్లీలో గట్టిగా మాట్లాడాను. భట్టి గారు దళిత మంత్రిగా ఉన్నారు మీరైనా పట్టించుకోండి అంటే పట్టించుకోలేదు. జాబులు నింపండి అంటే జేబులు నింపుకుంటున్నరు. గల్లా పెట్టెలు నింపుకుంటున్నరు. విద్య రాని వ్యక్తి విద్య శాఖ మంత్రి. అతి ఎక్కువ క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తి హోం మంత్రిగా ఉన్నారని హరీశ్‌రావు విమర్శించారు. మా ప్రభుత్వం టీఎస్ ఐపాస్ ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించింది. నేడు ఈ ప్రభుత్వం మంత్రులు, ముఖ్యమంత్రి గన్నులు పెట్టి బెదిరిస్తున్నరు. రేవంత్ రెడ్డి గన్ ఇచ్చి పంపించాడు అని మంత్రి కుమార్తె చెప్పింది. ఐఏఎస్ ఆఫీసర్ వీఆర్ఎస్‌తో మధ్యలోనే వెళ్లిపోతున్నడు. లక్షా 64వేల ప్రభుత్వ ఉద్యోగాలను బిఆర్ఎస్ ఇచ్చింది. గ్రూప్ 1, గ్రూప్ 2 ఆలస్యం అయ్యింది. 5 శాతం లోకల్ రిజర్వేషన్ సాధించాం. నోటిఫికేషన్లు ఇచ్చింది బిఆర్ఎస్, పరీక్ష పెట్టింది బిఆర్ఎస్, ఫిజికల్ టెస్టు పెట్టింది బిఆర్ఎస్, ఎంపిక చేసింది బిఆర్ఎస్. నియామకపత్రాలు ఇచ్చింది రేవంత్. దీంతో 60వేల ఉద్యోగాలు ఇచ్చినా అని ప్రచారం చేసుకుంటున్నడు రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు మండిపడ్డారు.

# తమిళనాడులోనూ 'సర్'.. హైకోర్టుకు తెలిపిన ఈసీ

**తొలి అక్షరం/బీహార్,అక్టోబర్ 24:** బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ రాజకీయంగా తీవ్ర దుమారం రేగిన విషయం తెలిసిందే. దీనిపై ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. 'సర్'కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. ఎస్ఐఆర్ పేరుతో బీహార్‌లో పెద్ద ఎత్తున ఎన్నికల రిగ్గింగ్ జరుగుతోందని ఆరోపించాయి. అయితే, ప్రతిపక్షాల ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది.అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడడమే సర్ ప్రాథమిక లక్ష్యమని ఈసీ పేర్కొంటున్నది. అంతేకాదు, దశలవారీగా దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టనున్నట్లు ఇటీవలే ఈసీ ప్రకటించిన విషయం తెలిసిందే. అందుకు అనుగుణంగానే తమిళనాడులోనూ 'సర్' నిర్వహించనున్నట్లు ఈసీ తాజాగా తెలిపింది. ఒక వారం రోజుల్లో రాష్ట్రంలో ఇది ప్రారంభం అవుతుందని శు క్రవారం మద్రాస్ హైకోర్టుకు తెలిపింది.అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమబెంగాల్ శాసనసభలకు 2026లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బిహార్‌లో సర్ ప్రక్రియ పూర్తయ్యింది. 7.472 కోట్ల పేర్లతో తుది జాబితాను సెప్టెంబర్ 30న ఈసీ ప్రచురించింది. అన్ని రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల సవరణను ప్రారంభించే పని జరుగుతోందని.. ప్రారంభంపై తుది నిర్ణయం ఎన్నికల కమిషన్ తీసుకుంటుందని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఇటీవలే తెలిపారు.

# జంగిల్ రాజ్‌పై వందేళ్లయినా చర్చిస్తారు

(మొదటి పేజీ తరువాయి)

వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలు తమ దురాగతాలను దాచిపెట్టేందుకు ఎంత ప్రయత్నించినా.. ప్రజలు క్షమించరన్నారు. ప్రతిపక్షాలది 'మహాగఠ్‌బంధన్' కాదని.. 'లఠ్‌బంధన్ అంటే నేరస్థుల కూటమి అని విమర్శించారు. ఆ పార్టీల నేతలంతా బెయిల్‌పై బయట తిరుగుతున్నవారేనని పేర్కొన్నారు. 'మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్: యువ సంవాద్' ఆడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు. బిహార్‌లో ఆర్జేడీ పాలనలో సాగిన అకృత్యాలపై నేటి తరం యువకులకు అవగాహన కల్పించేలా భాజపా (ఃఏఖ) శ్రేణులు చొరవ తీసుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. దేశంలో ఎన్డీయే సర్కారు నేతృత్వంలో అభివృద్ధి మహాయజ్ఞం జరుగుతోందన్నారు. బిహార్ సైతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వం ఉండటం వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. అందుకే.. స్థానిక యువత సైతం 'వేగంగా దూసుకెళ్తోంది బిహార్.. మరోసారి ఎన్డీయే సర్కార్' అని నినదిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష నేతలకు తమలో తాము ఎలా పోట్లాడాలో, స్వప్రయోజనాలను ఎలా కాపాడుకోవాలో మాత్రమే తెలుసు. బిహార్‌ను ఆటవిక రాజ్యం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు, శాంతిభద్రతలను నెలకొల్పేందుకు సీఎం నీతీశ్‌కుమార్, ఎన్డీయే నేతలు ఎంతో కృషి చేశారు. స్థానికంగా మావోయిస్టులను నిర్మూలించే దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో టెక్నాలజీ, స్టార్టప్ హబ్‌లను సృష్టించాల్సిన అవసరం ఉంది. ఈ ఎన్నికలు రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తాయి. యువత కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# గమ్యస్థానం చేరకముందే ముగిసిన జీవితాలు

(మొదటి పేజీ తరువాయి)

కొందరు ప్రయాణికులు అత్యవసర ద్వారాన్ని పగలగొట్టి ప్రాణాలు అరచేతులు పట్టుకొని బయటకు దూకేశారు. బస్సుకు అంటుకున్న మంటలతో సహాయం అందించలేని పరిస్థితి అక్కడిది. ఆ మంటల్లో చిక్కుకొని ప్రయాణికులు మాంసం ముద్దలా మారిపోయారు. అటువైపుగా వెళ్తున్న వాహనదారులు సమాచారాన్ని ఎవరికి అందించాలో తెలియక అయోమయంలో పడ్డారు. గంటల వ్యవధిలో బస్సు పూర్తిగా కాలి బుడిదై అయిపోయింది. అగ్నిమాపక వాహనం వచ్చేలోపే బస్సు పూర్తిగా మంటల్లో కాలిపోయింది. సంఘటన వివరాలు తెలుసుకున్న హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,డీజీపీ హరీష్ గుప్తా, డి ఐ జి కోయ ప్రవీణ్, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తదితరులు ఉన్నారు.

# కర్నూలు బస్సు దుర్ఘటనపై చంద్రబాబు సీరియస్

**తొలి అక్షరం/అమరావతి, అక్టోబర్ 24:** కర్నూలు బస్సు ప్రమాద ఘటన నేపథ్యంలో.. ఇతర రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు, అధికారులతో సమగ్ర విచారణకు ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల వివరాలు గుర్తించి కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. ప్రైవేటు బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో బస్సుల సాంకేతిక తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాదానికి గురైన ప్రైవేటు బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదికను కోరారు.అన్ని జిల్లాల్లో బస్సుల్లో సాంకేతిక తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖకు ఆదేశాలు జారీచేశారు. ప్రమాదానికి కారణం.. నిర్లక్ష్యమని తేలితే కఠిన చర్యలు తప్పవని ట్రావెల్స్ బస్సు యాజమాన్యానికి సీఎం హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రాధాన్యత, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం త్వరితగతిన అందిస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. అధికారులు ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితి సమీక్షిస్తున్నారని సీఎంకు తెలియజేశారు మంత్రి. అలాగే ప్రమాదానికి గురైన ప్రైవేట్ బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల భద్రతపై ఎలాంటి రాజీ ఉండదని సీఎం చంద్రబాబు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# గురుపురబ్ ఉత్సవానికి సిఎం రేవంత్‌కు ఆహ్వానం

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్24:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన పంజాబ్ మంత్రులు సంజీవ్ అరోరా, గుర్మీత్ సింగ్ ఖుడియన్‌లు కలిశారు. పంజాబ్‌లో జరిగే 350వ 'గురుపురబ్' ఉత్సవానికి పంజాబ్ ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రుల ప్రతినిధి బృందం ఆహ్వానం అందచేసింది. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తదితరులు ఉన్నారు. మంత్రుల బృందానికి సిఎం స్వాగతించి శాలువా కప్పి సన్మానించారు.

# ఆస్ట్రేలియాలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

పలికారు. శాసన పక్రియలు, పార్లమెంటరీ గవర్నెన్స్, పబ్లిక్ అకౌంటబిలిటీపై సుదీర్ఘంగా చర్చించారు. పారదర్శకత, జవాబుదారీతనం పెరగాలంటే పౌరుల భాగస్వామ్యం కీలకమని అన్నారు మంత్రి శ్రీధర్ బాబు. టెక్నాలజీ ఆధారిత, పౌర కేంద్రిత పాలన వైపు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ ? విక్టోరియా ఇన్‌స్టిట్యూషనల్ కొలాబరేషన్ పెంచేందుకు చొరవ చూపుతామని మంత్రి తెలిపారు. అలాగే తెలంగాణలో అమలవుతున్న ప్రోగ్రెసివ్ లెజిస్లేటివ్ ప్రాక్టీసెస్, గవర్నెన్స్ రిఫార్మ్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్‌ను విక్టోరియా ప్రతినిధులకు మంత్రి వివరించారు.ఇక... రాష్ట్రంపై విక్టోరియా నేతలు ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణ రోల్ మోడల్ రాష్ట్రం అంటూ కొనియాడారు. ద్వైపాక్షిక సహకారం పెంపొందించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా విక్టోరియా ప్రతినిధులు హామీ ఇచ్చారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకు సక్రమంగా సరకులు

(మొదటి పేజీ తరువాయి)

సరకుల సప్లైయర్స్ వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సరకుల సరఫరాలో అలసత్వం వహిస్తున్న కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆజ్ఞాపించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకారం అందించడంలో రాజీ పడేది లేదని మందలించారు. లబ్దిదారులకు అసౌకర్యం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హుకుం జారీ చేశారు. చిన్నారుల సంరక్షణ విషయంలో అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క దిశానిర్దేశంచేశారు. చిన్నారులు అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన సమయం నుంచి వారు వెళ్లే వరకు సిబ్బంది బాధ్యత వహించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్ కనెక్షన్, తాగు నీటి సదుపాయం, టాయిలెట్ సౌకర్యాల కల్పన పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని మార్గనిర్దేశర చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య, హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెల కనీసం ఒక చిన్నారి చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు మంత్రి సీతక్క. ప్లే స్కూళ్లకు ధీటుగా అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయనే భరోసాను తల్లిదండ్రులకు కల్పించాలని మంత్రి సూచించారు. జిల్లా అధికారులు ప్రతి నెలా ప్రోగ్రెస్ రిపోర్టులు పంపించాలని ఆజ్ఞాపించారు. అంగన్వాడీ సిబ్బందికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణ ఉండాలని సూచించారు. ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి బాల్య వివాహాలు జరుగకుండా చూడాలని దిశానిర్దేశర చేశారు. ఈ సమీక్షలో మంత్రి సీతక్కతోపాటు ఆ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాలయాలు క్రమశిక్షణకు నిలయాలుగా ఉండాలి

- సమస్యలకు వలయాలుగా మారకూడదు...
- శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 24:** విద్యాలయాలు క్రమశిక్షణకు నిలయాలుగా ఉండాలి, సమస్యలకు వలయాలుగా ఉండకూడదని శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ సూచించారు. పురపాలక సంఘ పరిధిలోని అనంతరంలో గల ఆదర్శ పాఠశాలను శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ శుక్రవారం సందర్శించారు. పాఠశాలలో నెలకొన్న పరిస్థితులపై శాసనసభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా లో ప్రభుత్వ గురుకులాలు,బడులపై పని తీరు పై మురళి నాయక్ దృష్టి సారించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూరని, విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో ఎవ్వరూ ఆటంకం కలిగించకూడదని హెచ్చరించారు. ఉపాధ్యాయుల మధ్య సమన్వయం కొరబడడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.తనిఖీ సందర్భంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డీఈవోకు ఆదేశాలు జారీ చేశారు.గతం లో ఎన్నడూ లేని విధంగా రేవంత్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం పని చేస్తోందని,ఉపాధ్యాయులు కూడా ఆ బాధ్యతను గుర్తుంచుకోవాలన్నారు.మోడల్ స్కూల్ అంటే అందరికీ ఆదర్శం కావాలని, సమస్యల కేంద్రంగా మారకూడదని హెచ్చరించారు. వారి వెంట పేరెంట్స్ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# కలెక్టర్‌కి ధన్యవాదాలు తెలిపిన మల్లపురం బీఆర్ఎస్ నాయకులు కర్రె చంద్రశేఖర్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 24:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో సమస్యలు బీఆర్ఎస్ పార్టీ పోరాటం వల్లే యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ మల్లాపురం గ్రామానికి విచ్చేసినందుకు మల్లాపురం గ్రామ ప్రజలు పక్షాన ధన్యవాదాలు తెలుపుతూ బీసీ కాలనీలో పైప్ లీకేజీ సమస్యపై అతి త్వరగా సమస్యలను పరిష్కారానికై సహకరిస్తున్న అధికారులందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాం.అలాగే గ్రామంలో పలు సమస్యలు తలెత్తడానికి అధికార పార్టీ నాయకులే కారణం. గ్రామ అభివృద్ధి పక్షాన పోరాడడానికి బీఆర్ఎస్ పార్టీ అన్నివేళలా పోరాడడానికి ముందుంటుంది.తెలంగాణ రాష్ట్రాన్ని పోరాడి తెచ్చుకున్నాం. అధికారం ఉన్నప్పుడు ప్రజల పక్షాన పనిచేసాం.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజలకై గ్రామ సమస్యల మీద నిరంతరం పోరాడుతాం.అధికార పార్టీ నాయకులు 100 కేసులు పెట్టినా భయపడం ప్రజల పక్షాన ప్రతి సమస్య మీద ప్రశ్నిస్తూ పోరాడుతాం. గ్రామానికి కావలసింది అభివృద్ధి ,విద్య ఉపాధి కావాలి వాటిపై కాంగ్రెస్ పార్టీ నాయకులకు చిత్తశుద్ధి లేదు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలను నిండా ముంచినారు.మల్లాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోగ్య ఉప కేంద్రం లాప్స్ కావడానికి కూడా అధికార పార్టీ నాయకులే కారణం అలాగే మెడికల్ కాలేజీ వేరే ప్రదేశానికి వెళ్లడం మరియు అంగన్వాడి బిల్డింగు అలాగే ఇందిరమ్మ ఇండ్ల విషయంలోనూ గ్రామానికి ఇది కావాలని ప్రశ్నించే నాయకుడే కాంగ్రెస్ పార్టీలో లేడు అని తెలియజేసుకుంటూ గ్రామ ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ అన్నివేళలా ఉంటుంది . ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కర్రె చంద్రశేఖర్, బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు ఒగ్గు మల్లేష్, సోషల్ మీడియా కన్వీనర్ ఇండ్ల ప్రసాద్, ఓరుగంటి శ్రీధర చారి, గుళ్లేని నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఇరు కుటుంబాలను పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 24:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.మాజీ సర్పంచ్ కోటగిరి పాండరి సతీమణి కోటగిరి లక్ష్మీ మరణించినందున వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి నారు. అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త అయిల వినోద్ గౌడ్ యాక్సిడెంట్ అయి రెండు కాళ్లు విరిగినందున వారిని పరామర్శించినారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు మొగులగాని మల్లేష్,పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్,యూత్ అధ్యక్షులు ఐల కృష్ణ,మందనపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సుంచు మహేందర్,మాజీ ఉపసర్పంచ్ జంపాల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# వివిధ వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 24:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ శుక్రవారం రోజున వివిధ వివాహ కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు.

# బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఓర్సు రాజేందర్

- నియామక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**తొలి అక్షరం,అక్టోబర్ 24/ నర్సంపేట:** నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నర్సంపేట నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఓర్సు రాజేందర్ మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గంలో గత పదిహేను సంవత్సరాలుగా బీసీల బలోపేతానికి నిత్యం కృషి చేస్తున్న డ్యాగల శ్రీనన్న పోరాటాలను చూసి నేను కూడా బీసీ సమాజం మార్పు కోసం,అభివృద్ధి కోసం క్షేత్ర స్థాయిలో నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ బీసీ ల సమస్యలపై పోరాటం చేస్తానని తెలుపుగా డ్యాగల శ్రీనన్న నన్ను గుర్తించి నర్సంపేట నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ నియమిస్తున్నట్లు ప్రకటించడం సంతోషంగా ఉందని అన్నారు. డ్యాగల శ్రీనన్న నాయకత్వంలో నర్సంపేట నియోజకవర్గంలో బీసీల బలోపేతంతో పాటు ఐక్యత కోసం నావంతు కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న, రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనన్న లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా నా నియామకానికి సహకరించిన జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు ఓర్సు సాంబయ్య, ఓర్సు శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి ఓర్సు ముత్తయ్య, బీసీ సంఘం నాయకులు, ఓర్సు ఇంద్రయ్య, సాయికుమార్, సారంగం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎకరానికి పంట నష్టం 30 వేలు ఇవ్వాలి

- అకాల వర్షంతో పడిపోయిన పంటలను పరిశీలించిన రంగన్న



**తొలి అక్షరం/మిర్యాలగూడ/అక్టోబర్ 24:** ఆకాల వర్షాలతో నష్ట పోయిన రైతులకు ఎకరానికి 30 వేలు పరిహారం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం లోని ఐలాపురం గ్రామ శివారులో ఆకాల వర్షాలతో పడిపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. నేరుగా పంట పొలాల్లోకి వెళ్లి నేలకొరిగిన పొలాలను పరిశీలించి రైతులకు జరిగిన నష్టాన్ని అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎన్నో కష్టాలు పడి పంటలు సాగు చేసుకుంటున్నా ప్రకృతి వైపరీత్యాల కారణంగా అకాల వర్షాలతో చేతికొచ్చిన పంటలు పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి 40 వేల కు పైగా పెట్టుబడి పెట్టారని తీరా ఇప్పుడు ఆకాల వర్షాలతో పంట మొత్తం దెబ్బతిన్నదన్నారు. గత 3 రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో నల్గొండ జిల్లా వ్యాప్తంగా సుమారు రెండు లక్షల ఎకరాల పత్తి, వరి, ఇతర పంటలు దెబ్బతిన్నాయన్నారు. నష్ట పోయిన పంటలకు ఎకరానికి 30 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయ అధికారులు పర్యటన చేసి విచారణ జరిపి నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మూడవత్ రవి నాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, గోవింద్ రెడ్డి, కోట శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయన్న, హనుమ నాయక్, చిన్న సాయన్న, నాగేశ్వర రావు నాయక్, వెంకటేశ్వర్లు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బోరబండ ప్రచారంలో పాల్గొన్న ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్


**344, 354 వార్డుల ఇంచార్జ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 24:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికల్లో భాగంగా బోరబండ డివిజన్‌లోని వీకర్ సెక్షన్ ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్, జనరల్ సెక్రటరీ డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మరియు 344, 354 వార్డుల ఇంచార్జ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి పాల్గొన్నారు.ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటు అభ్యర్థించారు.ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, “బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కొనసాగించగల పార్టీ. ప్రజలు మరోసారి అభివృద్ధి శాసనానికి మద్దతు ఇవ్వాలి” అని పిలుపునిచ్చారు.తదనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేయడం జరిగింది. ప్రచారంలో స్థానిక నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు, యువజన విభాగం సభ్యులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కంఠమహేశ్వర గ్రాండ్ హొటల్ ప్రారంభించిన మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 24:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని కంఠమహేశ్వర(కే ఎం)గ్రాండ్ హొటల్ ను బీఆర్ఎస్ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్, ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ప్రారంభించారు.హొటల్లో ప్రత్యేక పూజలు చేసి, నిర్వాహకులు మిట్ట అరుణ్ గౌడ్, లక్ష్మణ్ రెడ్డి,గడ్డమీది వేణు, పాండురాజు ప్రసాద్ లకు శుభాకాంక్షలు తెలిపారు.



# పంట పొలాలు పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల




**తొలి అక్షరం/నరసింహుల పేట అక్టోబర్ 24:** మండలంలోని, బొజ్జన పేట భీమ్లా తండా గ్రామంలోని పంట పొలాలను పరిశీలించినజిల్లా వ్యవసాయ అధికారి యం. విజయ నిర్మలా అనంతరం నమోదు చేసిన పంట వివరాలను బొజ్జన్నపేట రెవెన్యూ గ్రామాల్లోని తనిఖీ చేశారు. అక్కడున్న రైతులకి ప్రస్తుతం పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. మండల వ్యవసాయ అధికారి జి. వినయ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి కె. కళ్యాణి రైతులు పాల్గొన్నారు.


# కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద కావేరి బస్సు ప్రమాదం

**- యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి మృతి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 24:** ఆంధ్ర ప్రదేశ్ కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద శుక్రవారం రోజు ఉదయం జరిగిన కావేరి ట్రావెల్ బస్సు దుర్ఘటనలో యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని వస్తాకొండూరు గ్రామానికి చెందిన మహేశ్వరం అనూష రెడ్డి 22 సాఫ్ట్వేర్ ఉద్యోగి మృతి.ఈనెల 16న దీపావళి పండుగకు స్వగ్రామం వచ్చినా అనూష తిరుగు ప్రయాణం కోసం కావేరి ట్రావెల్ బస్సులో బెంగళూరుకు బయలుదేరడం జరిగింది.బస్సు ప్రమాదంలో మృతిచెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన భువనగిరి ఎంపీ చామల



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 24:** హైదరాబాద్ లో పిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ పోచంపల్లి మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ కుమారుని వివాహ వేడుకలో పాల్గొని నూతన వదూవరులను ఆశీర్వదించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి.

# కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ తరపున మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 24:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రహీంఖాన్ పేట గ్రామంలో శుక్రవారం రోజున ఉదయం ముత్యాల బాల నర్సయ్య గౌడ్ అనారోగ్యంతో చనిపోవడం జరిగింది.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో 5,000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుధగాని లింగయ్యగౌడ్ ,మాజీ సర్పంచ్ పర్వతాలు,ఉపాధ్యక్షులు ఆవుల మల్లయ్య ,మాజీ అధ్యక్షులు మేరుగు అంజయ్యగౌడ్,ఆలేరు నియోజకవర్గ కార్యదర్శి బండినరేష్,ఆత్మకూరు(ఎం)మండల యూత్ ప్రధాన కార్యదర్శి దుంప పరశురాములు,పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల సత్తయ్యగౌడ్,కమ్మంపాటి అంజయ్యగౌడ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్‌ని కలిసిన చింతల



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 24:** భారతీయ రాష్ట్ర సమితి అధినేత మాజీ తెలంగాణా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి గ్రామంలోని ఫామ్ హౌస్లో సన్నాక సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా వారు జూబ్లీహిల్స్ లో జరిగే ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకై పలు సలహాలు సూచనలు అభిప్రాయాలు తెలిపారు. జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తుందని ధీమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తాటిపల్లి విజయ లక్ష్మీ రవీందర్ దంపతుల షష్టిపూర్తి మహెూత్సవ వేడుకలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 24:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన వాసవి క్లబ్ ఆఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి 104 ఎ ఆర్ సి 4 తాటిపల్లి రవీందర్ విజయలక్ష్మి దంపతుల షష్టిపూర్తి మహెూత్సవ వేడుకలు ఆయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు,శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు.

## కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన క్యామ మల్లేష్‌ని కలిసిన గొంగిడి దంపతులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 24:** తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి,వారి కూతురు వివాహనికి ఆహ్వానించి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ప్రసాదాన్ని అందజేసిన ఆలేరు మాజీ శాసనసభ్యురాలు,మాజీ విప్ గొంగిడి సునీత , మాజీ డిసిసిబి చైర్మన్ టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ మహేందర్ రెడ్డి దంపతులు.

## స్వార్ధ పూరిత విధానాలతో ప్రకృతిని నాశనం చేస్తున్న మనుషులు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 24:** యాదాద్రి ఆలేరు మండలం మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తిపాటి మంజుల మాట్లాడుతూ అత్యద్భుత సుందర సుమనోహరదృశ్య కావ్యానికి నిదర్శనం ప్రకృతి కాని మన స్వార్ధ పూరిత విధానాలతో ప్రకృ తిని నాశనం చేస్తున్నాం. అడవులన్నీ హరించకపోయి వెంచర్లయి అయిపొయి నాయి అని అన్నారు. అడవులు విస్తీర్ణం నానాటికీ తగ్గిపోతుండటంతో జంతువులకు ఆహారం దొరక్క జనా వాసాల్లోకి వస్తున్నాయి. పంటలు అన్ని నష్టం చేస్తున్నాయి అని అన్నారు. ప్రకృతిని పరిరక్షిస్తేనే మానవ ప్రగతి. కావున ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా రద్దుచేస్తూ పుడమి తల్లి పచ్చదనాన్ని కాపా డుతూ చక్కని ఆకృతుకై శ్రమిద్దాం అని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు బరువనుకోక బాధ్యతగ మొక్కలు నాటుదాం అని అన్నారు.



## కెఎం గ్రాండ్ హెూటల్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్య

• హాజరైన యాదగిరిగుట్ట ఎసిపి శ్రీనివాస్ నాయుడు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 24:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో శుక్రవారం రోజు ఉదయం 11 గంటల 30 నిమిషాలకు కె ఎం గ్రాండ్ హెూటల్ ను ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య రిబ్బన్ కట్ చేసి హెూటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూటల్ యజమాన్యం ఆరె వెంకటేష్ , జర్నలిస్టు రాష్ట్ర నాయకులు గుండు ముత్తయ్య గౌడ్ , వడాయిగూడెం మాజీ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ , పిఎన్ కృష్ణ గౌడ్ లు ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్యకు ఘన స్వాగతం పలికారు. అనంతరం హెూటల్లోని మినీ ఫంక్షన్ హాల్ కు గుమ్మడి కాయ కొట్టి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూటల్ ప్రారంభానికి విచ్చేసిన ప్రతి అతిధికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ తెలంగాణ తిరుమల తిరుపతిగా ప్రసిద్ధిగాంచుతున్న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు సుచి రుచికరమైన టిఫిన్ భోజనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ గౌడ్ , వడాయిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ రాసాల అమృత నరసింహ యాదవ్ , రాజ్ గోపాల పేట మాజీ సర్పంచ్ ఎల్ల రాజేంద్ర , మర్యాల మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ , వడాయిగూడెం బిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య యాదవ్ , దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు బబ్బురి సుమన్ (డుమ్మ) , ప్రధాన కార్యదర్శి నీలాంజనేయులు గౌడ్ , సీఈఓ నోముల నరసింహ యాదవ్ , బిఆర్ఎస్ నాయకులు కోల సందీప్ , గుండు రవి పాల్గొన్నారు.

## ప్రజలు నిలదీస్తారనే భయంతోనే ఎవ్వరు లేని సమయంలో వడ్లు కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

• బిఆర్ఎస్ నాయకులు కర్రె చంద్రశేఖర్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 24:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు కర్రె చంద్రశేఖర్ మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి వచ్చిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మల్లపురం ప్రజలు నిలదీస్తారని భయంతోనే సమయం ఒకటి చెప్పి ముందుగా ప్రారంభించుకొని వెళ్లిపోయారు. మల్లపురానికి దత్తత తీసుకుంటానని మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని మల్లపురాన్ని అభివృద్ధిని అంశాలలో ఒక్కటి కూడా పూర్తి చేయకుండా మల్లపురంపై కక్ష సాధింపు చర్యగా చేస్తున్నాడు. సాయమ్మ కుంట మరియు మల్యప్పకుంటకు కాలువల ద్వారా నీళ్లు అందిస్తా అని మాటిచ్చి మాట తప్పి రైతులను మోసం చేసిండు అంతే కాకుండా ఎన్నికలలో మల్లాపురాం గ్రామన్ని దత్తత తీసుకుంటా మా అమ్మమ్మ ఊరు అని ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన తర్వాత మల్లాపురాంపై కక్ష సాధింపు చర్యలతో ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన నిరుపేదలకు కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం మెడికల్ కాలేజీని మల్లాపురంలో లెకుండా చేసిన ఘనత స్థానిక ఎమ్మెల్యేకే దక్కింది. అదేవిధంగా ఆరోగ్య ఉప కేంద్రము అంగన్వాడీ బిల్డింగులు ఒక ప్లేస్ లో కాకుండా వేరొక ప్లేస్ కు మార్చడం మా గ్రామానికి అభివృద్ధి కావాలని నిలదీసిన మల్లపురం యువకులపై అక్రమ కేసులు బెదిరింపులు చేయడం లక్ష్యంగా ఎంచుకున్నాడు. రాబోయే ఎన్నికలలో మల్లాపురం ప్రజలు మీకు తగిన గుణపాఠం చెబుతారు. కెసిఆర్ ను విమర్శించే స్థాయి బీర్ల ఐలయ్యకు లెదు కేసీఆర్ రాష్ట్ర సాధకుడు బంగారు తెలంగాణ రాష్ట్ర పరిపాలికుడు. యాదాద్రి పునర్నిర్మాణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారిగా పొలిటికల్ యాక్సిడెంట్లో గెలిచిన ఎమ్మెల్యేవి మాత్రమే అని మల్లపురం బీఆర్ఎస్ గ్రామ శాఖ పక్షాన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు ఓగ్గు మల్లేష్, సోషల్ మీడియా కన్వీనర్ ఇండ్ల ప్రసాద్, ఓరుగంటి శ్రీధర చారి, గుల్లేని నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ కళా వేదిక తెలంగాణ మహిళా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమితులైన సిరిపురం వాసి



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 24:** మంచి ఆలోచనలకూ, మృదు భావాలకూ ప్రతిరూపమైన కవయిత్రి గజం ఉమాసత్య రామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామ పద్మశాలి కుటుంబానికి చెందినవారు. తన "మనోచైతన్యం"అనే పుస్తకంతో పాఠక మనసులను మెల్లగా మేల్కొలిపిన సాహిత్య స్వరరాగం. అంతర్జాతీయ సాహిత్య సంస్థ శ్రీశ్రీ కళావేదిక తెలంగాణా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఆమె నియామకం కావడం ఆనందంగా వున్నదని శ్రీశ్రీ కళా వేదిక సభ్యులు తెలిపారు. ఆమె రచనల్లో మనసు తడిసి ముద్దవుతుంది. ఆలోచన ఆవిష్కృతమవుతుంది. స్త్రీ స్వాభిమానం సుగంధమవుతుంది. ఇప్పుడు కళారత్న కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో, సాహిత్యయజ్ఞంలో ఒక సుందర అక్షరదీపం వెలిగినట్టే అని,మహిళాభ్యుదయానికి తన కలంతో వెలుగు పంచే సౌమ్యురాలు ఉమా సత్య అని,ఆమె ఎంపిక సాహిత్య లోకానికే గర్వకారణం, ప్రేరణకారణం అని,ఉమా సత్య సాహిత్య యాత్ర మరింత విస్తరించాలని,మరిన్ని మనోచైతన్యాలు పుట్టాలని,మహిళా శక్తి గా సాహిత్య ప్రతిధ్వనులు మరింత గంభీరంగా మారాలని శ్రీ శ్రీ కళావేదిక సభ్యులు ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో జూబ్లీహిల్స్ డివిజన్ ఇన్చార్జిగా కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ నియామకం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 24:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సేవాదళ్ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజుని జూబ్లీహిల్స్ బై ఎలక్షన్లో జూబ్లీహిల్స్ డివిజన్ ఇన్చార్జిగా సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెలజితేందర్ ఎన్నికల ఇన్చార్జిగా నియమించడం జరిగింది. ఈ నియమాకానికి ఏఐసీసీ ఇన్చార్జి సెక్రటరీ విశ్వనాథన్, అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జూబ్లీహిల్స్ పొన్నం ప్రభాకర్, ఆదేశానుసారం ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం సేవాదళ్ కార్యకర్తలను సమన్వయం చేసుకొని జూబ్లీహిల్స్ డివిజన్లో ఇంటింటా తిరిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అత్యధిక ఓట్లు తీసుకొని వచ్చి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని పిట్టల బాలరాజు అన్నారు. నియమాకానికి సహకరించిన రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ కి ధన్యవాదాలు తెలిపారు.

## ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 24:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం రోజున మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో ఐకేపీ పీపీసీ కేంద్రాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మండల తహశీల్దార్ వి లావణ్య,ఎంపీడీఓ జె రాములు నాయక్,డిఆర్డీఎ నుండి డీపీఎం బాలరాజు,జిల్లా సమాఖ్య కార్యదర్శి రచ్చ పల్లవి,ఏపీఎం జీ నర్సింహ్మా, సీసీలు హరిబాబు, కొమురయ్య,పిఎసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ పాశం వినోద,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం, మాజీ సర్పంచ్ జెన్నాయికోడే నగేష్,ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్య, పోతగాని మల్లేశం,మార్కెటింగ్ సభ్యులు కే శిరీష,ఏ లక్ష్మీ,పాశం శ్యామల, తవిటి స్వప్న,తదితరులు పాల్గొన్నారు.

## కుంభకర్ణుడు నిద్రపోయినట్లుగా కేసీఆర్ రాజకీయం ఉందన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 24:** పురాణాలలో కుంభకర్ణుడు ఆరు నెలలు తిని ఆరు నెలలు నిద్రపోయినట్లుగా కేసీఆర్ రాజకీయం ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శుక్రవారం రోజు యాదగిరిగుట్టలో మాట్లాడుతూ కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి కాలు బయట పెట్టకుండా,చెట్టుకు హాయిగా కుర్చీ వేసుకొని,నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి పైన పడి ఏడుస్తున్నడన్నారు. కనీసం పార్టీ ఆఫీసుకు కూడా రాకుండా నాయకులనే ఫామ్ హౌస్ కు పిలిపించుకుంటున్నడంటేనే ఆయనకు పార్టీ మీద ఉన్న గౌరవం ఏమిటో తెలిసిపోతుందన్నారు. అధికారం ఉన్నప్పుడు ఫామ్ హౌస్ , పోయాక కూడా ఫామ్ హౌస్ కే పరిమితం అయ్యారన్నారు. రోజుకు 18 గంటలు పనిచేసే మా ముఖ్యమంత్రిని విమర్శించే నైతిక హక్కు కేసీఆర్ కు లేదు. జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ ఘనవిజయం ఖాయమని కేసీఆర్ అంటున్నాడు. ఎందుకు గెలిపిస్తారు? ముందు అసలు మీకు డిపాజిట్ వస్తుందో రాదో చూసుకోఅన్నారు. బీఆర్ఎస్ ను గెలిపించడానికి కేసీఆర్ ఒక్క కారణం చెప్పాలన్నారు. తెలంగాణను నాశనం చేశావనే ఓడించి నిన్ను ఫామ్ హౌస్ లో కూర్చోబెట్టారన్నారు. ఇంకా ఏ మోహం పెట్టుకుని జూబ్లీహిల్స్ లో ఓట్లు అడుగుతారు.

## గుమ్మడి నరసయ్య జీవిత కథతో సినిమా

- ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్యగా స్టార్ హీరో శివ రాజ్ కుమార్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 24:** తెలుగు సినిమా స్థాయి రోజు రోజుకు పెరిగిపోతుంది. ఎన్నో అదుతేమైన సినిమాలు తెలుగులో తెరకెక్కుతూ ప్రేక్షకులను మెప్పిస్తున్నాయి. ఇప్పుడు అలాంటి మరో అదుతేమైన సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే ఎన్నో రకాల బయోపిక్స్ ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. నిజ జీవితం ఆధారంగా తెరకెక్కిన ఎన్నో సినిమాలు ప్రేక్షకులను మెప్పిస్తున్నాయి. ఇప్పుడు మరో బయోపిక్ పేక్షకుల ముందుకు రాబోతుంది. గుమ్మడి నరసయ్య జీవిత కథతో ఇప్పుడు సినిమా తెరకెక్కుతుంది. గుమ్మడి నరసయ్య తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ రాజకీయవేత్త, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్–లెనినిస్ట్) – న్యూ డెమోక్రసీ పార్టీకి సీనియర్ నేత. పార్టీకి ప్రాతినిధ్యం వహించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు శాసనసభ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఐదుసార్లు (1983--1994, 1999--2009) గెలుపొందిన ఏకైక నేత ఆయన. గుమ్మడి నరసయ్య నిరాడంబర జీవనశైలికి ప్రసిద్ధి. ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ బస్సులోనో లేదా ట్రైన్‌లోనో హైదరాబాద్ వెళ్లి పార్టీ ఆఫీసులో పండుకుని ఆటోలో అసెంబ్లీకి వెళ్లేవారు. ఐదుసార్లు గెలిచినా పబ్లిసిటీ చేసుకోలేదు, జీతం అంతా పార్టీకి ఇచ్చేవారు. కొద్ది పాటి పొలం తప్ప సొంత ఆస్తులు లేవు. ఇప్పటికీ ఎర్రబస్సులో ప్రయాణిస్తూ, కంటి పరీక్షల కోసం సాధారణ క్యూలో నిలబడి పరీక్షలు చేయించుకునేవారు. పేదలను ఆదుకోవడం,స్వార్థం లేని మనస్సు కలిగిన నాయకుడిగా ప్రజల్లో గొప్ప గౌరవం సొంతం చేసుకున్నారు. ఇప్పుడు ఆయన జీవిత కథ ఆధారంగా సినిమా తెరకెక్కుతుంది. కన్నడ స్టార్ హీరో శివ రాజ్ కుమార్ గుమ్మడి నరసయ్య పాత్రలో కనిపిస్తున్నారు. ఈ సినిమా దర్శకుడిగా పరమేశ్వర్ వ్యవహరిస్తున్నారు. తాజాగా విడుదలైన శివన్న లుక్, వీడియో గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. గుమ్మడి నరసయ్య పాత్రలో శివన్న ఒదిగిపోయారు. ఆయన లుక్ ఎంతో రియలిస్టిక్ గా ఉంది.

# నూతన ఫొటో స్టూడియోని ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

- నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి





**తొలిఅక్షరం/నెక్కొండ అక్టోబర్ 24:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణంలో కేసముద్రం రోడ్డు సాంబయ్య డాక్టర్ హాస్పిటల్ పక్కన నూతనంగా వెంకటాపురం వాస్తవ్యులు ఏకాంబరం వారి శ్రీరామ ఫొటో స్టూడియో ని ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్, లావుడ్యా తిరుమల్, మాదటి శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను, మార్కెట్ డైరెక్టర్ లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెరబోయిన రమేష్, నేతుల సారంగం, వెంకన్న, వెంకటాపూరం గ్రామ పార్టీ అధ్యక్షులు వంగాల బాబు, గుజ్జెటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మూడవ రోజు కొనసాగిన ఉచిత కంటి వైద్య శిబిరం




**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 24:** మునిపంపుల గ్రామంలో భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రంలో దేవి రెడ్డి రామిరెడ్డి జ్ఞాపకార్థం శంకర్ నేత్రాలయ డాక్టర్స్ చేత మండల ప్రాంత ప్రజలకు జరుగుతున్న ఉచిత కంటి పౌర చికిత్స శిబిరం మూడవరోజు విజయవంతంగా కొనసాగింది. దుబ్బాక లక్ష్మాపురం గ్రామాల ప్రజలు 139 మందికి కళ్ళద్దాల పంపిణీ, 60 మందికి ఆపరేషన్ కోసం పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు దేవిరెడ్డి వీరేందర్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు వాలంటీర్లు స్వచ్ఛందంగా పనిచేస్తూ ప్రజలకు సహకారం అందిస్తున్నారు. వర్షంలో సైతం డాక్టర్లు సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించి మెరుగైన సేవలు అందిస్తూ అక్కడే భోజన సౌకర్యం కూడా కల్పించారు. తొలుపునూరి చంద్రశేఖర్,బొడ్డుపల్లి వెంకటేశం, బాదే బిక్షం, గాదె కృష్ణ, జోగుల సాయికుమార్, చింత గిరిబాబు, తుర్కపల్లి నరేష్, యాదాసు అజయ్, గంప నరేష్, మేడి అరుణ్,బూడిద గణేష్,ఉయ్యాల స్టాలిన్,బోనగిరి లోకేష్,బూడిద చింటూ, బూడిద పవన్ పాల్గొన్నారు.


# సమాజాన్ని కలచివేసిన బస్సు దుర్ఘటన

- చిన్న తప్పు పెద్ద విషాదాన్ని మిగిలించింది
- షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జెట్ట మహేందర్



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 24:** కర్నూల్ బస్సు ప్రమాదం యావత్ సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జెట్ట మహేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో నిరపరాధ ప్రాణాలు కోల్పోవడం ఎంతో దురదృష్టకరమని పేర్కొన్నారు. చిన్న చిన్న తప్పులు, క్షణిక నిర్లక్ష్యం ఎంతటి పెద్ద విపత్తుకు దారితీస్తుందో ఈ సంఘటన మరోసారి మనకు గుర్తు చేసింది అని అన్నారు.ప్రాణాలను రక్షించే క్రమంలో ప్రతి డ్రైవర్ జాగ్రత్తగా ఉండడం, నియమ నిబంధనలను కచ్చితంగా పాటించడం అత్యంత అవసరమని మహేందర్ సూచించారు.వాహనం నడిపే ప్రతీ వ్యక్తి ట్రాఫిక్ నియమాలను కేవలం చట్టబద్ధత కోసమే కాకుండా మానవతా బాధ్యతగా భావించాలని విజ్ఞప్తి చేశారు.బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలబడి ఆర్థిక సహాయం అందించాలని, భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేలా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు కలసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.మన జాగ్రత్తే మన ప్రాణాలకు రక్షణ అనే సందేశాన్ని ప్రతి ఒక్కరు గుండెల్లో ముద్రించుకోవాలని మహేందర్ తెలిపారు.

# ఇసుక లారీ పట్టివేత




**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 24:** తుమ్మలగూడెం గ్రామా శివారులో ఉన్న మూసి వాగు నుండి అక్రమంగా, దొంగతనంగా ఇసుకను డంపు చేసి తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు రామన్నపేట పొలిసువారు తుమ్మలగూడెం గ్రామా శివారులో ఉన్న మూల గుట్ట దగ్గర కు వెళ్లి తనకి చేయగా డంపు చేసిన ఇసుకను లారీ లో నింపు తుండగా పోలీసువారు పట్టిబడి చేసి వివరాలు తెలుసుకొనగ లారీ డ్రైవర్ పేరు షేక్ అమిద్ తండ్రి: జానీ, వయస్సు: 26 సంవత్సరాలు, కులం: ముస్లిం, వృత్తి: లారీ డ్రైవర్ (టీఎస్ 07 యు ఎల్ 4454 )నివాసం జైకేషారం గ్రామం చౌటుప్పల్ మండలం, అని లారీ ఓనర్ అయిన అడ్ల ముకేష్ తండ్రి వెంకటయ్య జైకేషారం గ్రామం ఆదేశాను సారం ఎటువంటి అనుమతుల లేకుండా మూసి వాగు నుండి ఇసుకను తరలించి డంపు చేసి లారీ లో నింపుకొని హైదరాబాద్ కు తరలిస్తున్నామని చెప్పగా అట్టి లారీని పొలిసు స్టేషన్ కు తీసుకోని వచ్చి చట్ట ప్రకారం చర్యల గురించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని. ఏవరైన ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మూసి వాగు నుండి ఇసుకను తరలిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రామన్నపేట ఎస్సై డి. నాగరాజు పత్రికా ప్రకటనలో తెలిపినారు.

# బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్

- టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ అక్టోబర్ 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సాయిరెడ్డి పల్లి గ్రామ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పెండ్లి జన్నయ్య , మాజీ వార్డ్ సభ్యుడు ముస్కు కుమారస్వామి, నాయకులు ఎరుకల యాకయ్య, కడుతూరి హరికృష్ణ,కట్ట వెంకట్రావు, కోమటి సాంబశివరావు,రాళ్ల బండి రాజు, గింజుపల్లి నరసింహారావు, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వీరికి పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు. రంజిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. గత పది సంవత్సరాల్లో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదుఅన్నారు. కొత్త రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, లావుడియా తిరుమల్, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునురి సాయి కృష్ణ, కెవి సుబ్బారెడ్డి, పోలిశెట్టి భాను ప్రకాష్,మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి,బొమ్మరబోయిన రమేష్,సాయి రెడ్డి పల్లి మాజీ సర్పంచ్ ఓరుగంటి రాములు, మాజీ ఎంపిటిసి శ్రీనివాసరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు బానోత్ బిక్ష, నాయకులు పెండ్లి రవి, సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కపాస్ కిసాన్ యాప్ పైన రైతులకు అవగాహన సదస్సు





**తొలిఅక్షరం/నెక్కొండ అక్టోబర్ 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం లోని చంద్రుగొండ గ్రామంలో కపాస్ కిసాన్ యాప్ ద్వారా సీసీఐ సెంటర్ ల లో ప్రత్తి పంట అమ్మకం కు సంబంధించి రైతులు తమ వివరాల నమోదు , అమ్ముకొనే తేదీ, పరిమాణం,మొబైల్ నెంబర్ సరిచేసుకోవటం, నాణ్యమైన ప్రత్తి నీ అమ్ముకోవడం గూర్చి రైతులకు తెలియచేయడం జరిగినది. గ్రామ రైతులు , ఎం ఏ ఓ నెక్కొండ, ఏ నాగరాజు, ఏఈవో నవీన్ పాల్గొన్నారు . 1) కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులకు సీసీఐ సెంటర్‌ల రద్దీ తగ్గి కొనుగోళ్లు త్వరగా పూర్తి కాబడును. 2) ఈ యాప్ ద్వారా రైతులు పూర్వపు వరంగల్ జిల్లాలో తమకు దగ్గరలోని సీసీఐ సెంటర్ లలో ప్రత్తి నీ అమ్ముకోవచ్చు . 3) రైతులు ఓటిపి ద్వారా తమ పంటను అమ్ముకోవచ్చు . మండలంలో ప్రతి గ్రామపంచాయతీ నందు ప్రస్తుత వానాకాలం లో ప్రత్తి పంట సాగు చేసిన రైతుల సాగు వివరాలు మొబైల్ నెంబర్ తో సహా వివరాల కాపీ నీ ప్రదర్శించడం జరుగుతుంది, రైతులు వారి యొక్క మొబైల్ నెంబర్ గాని, పంట సాగు విస్తీర్ణం కు సంబంధించి ఏమైనా తప్పుగా ఉంటే సంబంధిత ఏఈఓ ద్వారా సరిచేసు కోవాలి. రైతులకు ముఖ్య గమనిక : రైతులు పంట నుండి ప్రత్తి తీయు సమయం లో ప్లాస్టిక్ బ్యాగుల లో (ఎరువుల బస్తాలు) నిల్వ చేయకూడదు, బదులుగా పాత చీరలు లాంటి వాటిని ఉపయోగించాలి, సీసీఐ సెంటర్ లకు ప్లాస్టిక్ బ్యాగులలో కాకుండా లూజు ప్రత్తి నీ పాత చీరలు లో నింపి తీసుకెళ్లాలి.

# కర్నూల్ బస్సు ప్రమాద ఘటన మృతులకు సంతాపం

- తెలిపిన తెలంగాణ జాగృతి ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి ముస్తఫా



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 24:** హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్తోన్న ప్రయివేటు ట్రావెల్స్ బస్సు కర్నూలు జిల్లా వద్ద ప్రమాదానికి గురైన ఘటనలో 20 మందికిపైగా ప్రయాణికులు మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆయన మాట్లాడుతూ బస్సు ప్రమాదంలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్న.. వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్న అని అదేవిధంగా మృతుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సాయం అందించాలని వారికి ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందించాలని ఇలాంటి సంఘటనను ఎప్పుడు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం ప్రవేట్ ట్రావెల్స్ చర్యలు తీసుకోవాలని. రవాణా శాఖ అధికారులు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీలు చేసి ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలంగాణ జాగృతి ముస్లిం మైనార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.

# బస్సు దుర్గటన చాలా బాధాకరం మృతులకు ప్రగాడ సంతాపం

- మోత్కులగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్ట కుమార్



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 24:** హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ కు చెందిన బస్ కర్నూల్ జిల్లా చిన్నటేకూరు వద్ద బైక్ ను ఢీకొని మంటలు చెలరేగడంతో బస్ దగ్ధమై, ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకున్న ఘటన తీవ్రంగా కలచివేసిందని అన్నారు. మోత్కూల గూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్ట కుమార్ ఈ ఘటనలో 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని అలాగే భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని రకాలుగా భద్రతా ప్రమాణాలు ఉండేలా చర్యలు చేపట్టాలని రవాణా శాఖ వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి

- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్



**తొలిఅక్షరం/నెక్కొండ అక్టోబర్ 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని మహబూబ్ నాయక్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాదావత్ రవి అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ దూదిమెట్ల కొమరయ్య, మాజీ ఎంపీటీసీ బాధావత్ రవి, గ్రామ శాఖ అధ్యక్షులు సోమ్లా నాయక్,రెడ్లవాడ మాజీ సర్పంచ్ హేమ్ల నాయక్ పాల్గొన్నారు.

# కర్నూల్ బస్సు అగ్ని ప్రమాదం ఘటన మృతులకు సంతాపం

- షాద్ నగర్ డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. అభినవ్



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 24:** హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్తోన్న ప్రవేట్ ట్రావెల్స్ బస్సు కర్నూలు జిల్లా వద్ద ప్రమాదానికి గురైన ఘటనలో 25 మందికిపైగా ప్రయాణికులు మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆయన మాట్లాడుతూ బస్సు ప్రమాదంలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్న.. వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్న అని అదేవిధంగా మృతుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సాయం అందించాలని వారికి ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందించాలని ఇలాంటి సంఘటనను ఎప్పుడు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం ప్రవేట్ ట్రావెల్స్ చర్యలు తీసుకోవాలని. రవాణా శాఖ అధికారులు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీలు చేసి ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని షాద్ నగర్ డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ తరఫున డిమాండ్ చేస్తున్నామని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 24:** రామన్నపేట మండలం ఉత్తటూరు గ్రామానికి చెందిన మండల టిఆర్ఎస్ పార్టీ రైతు విభాగం మండల అధ్యక్షుడు జంగిలి నరసింహ కుమారుడి వివాహము శివం గార్డెన్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన దంపతులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో గొర్రెల కాపరుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం గ్రామ శాఖ అధ్యక్షుడు జెట్టి సైదులు నాయకులు నల్ల సైదులు లింగయ్య స్వామి రాజు శేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది

# బస్సు దుర్గటన చాలా బాధాకరం

- మృతులకు ప్రగాడ సంతాపం
- కంసాన్ పల్లి మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 24:** హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ కు చెందిన బస్ కర్నూల్ జిల్లా చిన్నటేకూరు వద్ద బైక్ ను ఢీకొని మంటలు చెలరేగడంతో బస్ దగ్ధమై, ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకున్న ఘటన తీవ్రంగా కలచివేసింది. ఈ ఘటనలో 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని అలాగే భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని రకాలుగా భద్రతా ప్రమాణాలు ఉండేలా చర్యలు చేపట్టాలని రవాణా శాఖ వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

## రుద్రారం చందు కుటుంబ సభ్యులకు అండగా ఉంటా...

**- దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 24:** యూత్ కాంగ్రెస్ నాయకుడి మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి 10,000/–ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి – దైద రవీందర్చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని యూత్ కాంగ్రెస్ నాయకుడు రుద్రారం చందు అకాల మృతితో రోదిస్తున్న కుటుంబ సభ్యులను ఓదార్చి చందు మృతదేహం పై కాంగ్రెస్ పార్టీ జెండా , పూలమాలలు వేసి ఆ నిరుపేద కుటుంబానికి దహణసంస్కారాల నిమిత్తం పదివేల రూపాయలు (10,000/–) ఆర్థిక సహాయం చేసిన దైద రవీందర్ – కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఈ కార్యక్రమంలో చినకాపర్తి మాజీ సర్పంచ్ కంచర్ల వెంకట్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్ , పెద్దకాపర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లింగస్వామి , మామిడి నగేష్ , ఆవుల రమేష్ , చుక్క గణేష్ , మామిడి ప్రశాంత్ , కొత్త నాగరాజ్ , యం.డి ఉమర్ , చిలివేరు మల్లిఖార్జున , యండి రెహమత్ , శ్రీకాంత్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 24:**రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన నకిరెకంటి నర్సింహ కుమారుడు నకిరే కంటి గణేష్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పెళ్లి సందడిలో సీఎం వెంట బిజెపి నాయకుడు శ్రీవర్ధన్ రెడ్డి మాటామంతి

**● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో షాద్ నగర్ బిజెపి నేత శ్రీవర్ధన్ రెడ్డి మిలాఖాత్ ● ఘనంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి కుమారుడి వివాహ వేడుకలు**



**తొలి అక్షరం/షాద్ నగర్,అక్టోబర్ 24:** ఒకప్పుడు ఉమ్మడి పాలమూరు జిల్లాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేసిన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ భారతీయ జనతా పార్టీ నాయకుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, అదేవిధంగా అప్పటి పాలమూరు జిల్లాలో ఎమ్మెల్సీగా సేవలందించిన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇరువురు నాయకులు కలుసుకున్న సందర్భంగా గత జ్ఞాపకాలను గుర్తుతెచ్చుకున్నారు. వారి జ్ఞాపకాలకు వేదిక ఓ వివాహ వేడుక అని చెప్పవచ్చు. బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి కుమారుడి వివాహం సందర్భంగా హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేశారు. అదే వివాహ వేడుకకు స్థానిక నాయకుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి సైతం హాజరయ్యారు. వివాహ వేడుకలు శ్రీ వర్ధన్ రెడ్డిని గుర్తించిన రేవంత్ రెడ్డి ఎలా ఉన్నారు అంటూ ఆప్యాయంగా పలకరించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేసిన అప్పటి అభ్యర్థి నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అదే విధంగా పాలమూరు రాజకీయ విశేషాలు తదితర అంశాలను ఈ సందర్భంగా టూకీగా గుర్తు చేసుకున్నారు. వధూవరులను ఆశీర్వదించినప్పటి నుండి అదే విధంగా ఆయన తిరుగు ప్రయాణం అయ్యేవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీ వర్ధన్ రెడ్డి చేయి పట్టుకుని మాట్లాడుకుంటూ సాగారు. ఈ దృశ్యం పెళ్లి సందడిలో అందరిని విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డిని మీడియా పలకరించగా ఆయన మాట్లాడుతూ గత ఉమ్మడి పాలమూరు జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. ఇదే వివాహ వేడుకలు సీఎం రేవంత్ రెడ్డి తో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కేంద్ర హోం మరియు సహకార శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ రాష్ట్ర మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు తదితర ప్రముఖులు కూడా హాజరయ్యారు.

# పాలకులం కాదు సేవకులం

**ప్లాస్టిక్ రైత "మానుకోట" నిర్మాణానికి కృషి**

**విధుల పట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 24:** ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలకు సేవకులను తప్ప పాలకులం కాదనే విషయాన్ని విస్మరించవద్దని శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ హెచ్చరించారు. శుక్రవారం పురపాలక సంఘ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కమీషనర్ రాజేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రైత మానుకోట నిర్మాణ క ృషికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. విధుల పట్ల అరసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పట్టణంలో ఎలాంటి పారిశుధ్య సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. పురపాలక సంఘ పరిధిలోని కొత్త, పాత బజారు ప్రాంతాలలో గల వ్యాపార సముదాయాల వద్ద వ్యాపారులు స్వఛరేదంగా చెత్తబుట్టలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని, చెత్తను, వ్యర్థాలను సేకరించడానికి వచ్చిన పారిశుద్ధ కార్మికులకు సహకరించాలని తెలిపారు. నిర్దేశించిన విధంగా కాకుండా ఎక్కడంటే అక్కడ వ్యర్థాలను, చెత్తను వేస్తే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకొని, కఠిన వివరించాలని ఆదేశించారు. పారిశుధ్య అధికారులు, కార్మికులు సమయపాలన పాటించి విధులు సక్రమంగా నిర్వహించాలని లేకుంటే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇట్టి చర్యకు ఎవరు అతిథులు కాదని ప్రతి ఒక్క ఉద్యోగి తమ బాధ్యతగా స్వీకరించి తిధులు నిర్వర్తించాలని తెలిపారు. వార్డు అధికారులు ఉదయమే ఐదు గంటలకు తమకు కేటాయించిన వార్డుల్లో సిబ్బందితో పారిశుద్ధ పనులు చేయించి అట్టి ప్రాంతాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. రానున్న కొద్ది రోజుల్లోనే పట్టణంలో ఎలాంటి పారిశుధ్య సమస్య లేకుండా పారిశుద్ధ రైత పురపాలక సంఘముగా ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఏ పురపాలక సంఘానికి బీచించన్ నిధులు మానుకోట పురపాలక సంఘానికి నిధులు రానున్నాయని, ఇట్టి నిధులు రావడానికి ముఖ్యమంత్రి ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ఎంతగానో చెరువు చూపారని వారి క ృషికి అభినందనీయమని కొనియాడారు. అట్టి నిధులతో పురపాలక సంఘ పరిధిలోని ప్రతి వార్డులో ఎలాంటి పారిశుధ్య సమస్య లేకుండా చర్యలు చేపట్టనున్నట్లు దీనికి అధికారులు సిబ్బంది సహకరించాలని తెలిపారు.**వైన్స్, బార్ షాపుల వద్ద ప్రత్యేక నిఘా** పురపాలక సంఘ పరిధిలోని వైన్స్, బార్ షాప్ ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేరినట్లు శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ తెలిపారు. పట్టణంలోని వైన్స్, బార్ షాప్ ల పరిసర ప్రాంతాలలో పిచ్చులు విడిగా యువకులు మద్యం సేవించి వీధుల వెంట వెళ్లే, మహిళలు, ప్రజల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నందుకు పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించాలని పట్టణ ఎస్ హెచ్ ఓ గట్ల మహేందర్ రెడ్డిని ఆదేశించారు. పురపాలక సంఘ పరిధిలోని ఏ ప్రాంతంలో అయినా బెల్ట్ షాపులు ఉన్నట్లయితే వాటిపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని, అలాంటి వాటిని నిర్మించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపాలిటీ లో ప్రతి ఒక్క వార్డు ప్రతి రోజు పరిశుభ్రంగా ఉండేలా పని చేయాలని అన్నారు. ప్రతి రోజు సేకరించిన చెత్తను కుప్పలు ,తెప్పలు గా పడేయవద్దని ఏ రోజు చెత్తను ఆ రోజు డంపింగ్ యార్డులో పడేయాలని ఆదేశించారు...అంతే కాకుండా ప్లాస్టిక్ రహిత మనుకోటకై మున్సిపాలిటీ లో ప్లాస్టిక్ పై అవగాహన కల్పించాలని ఈ సందరరేగా తెలియజేశారు.మున్సిపాలిటీలో ఇప్పటికే సిబ్బంది సరిపోవడం లేదు అని చెపుతూ ఒక్కొక్క అధికారి వారికి అసిస్టెంట్ లను నియమించుకుని పనులు చేస్తున్నట్లు నా ద ృష్టికి వచ్చిందని ఇక ముందు నుండి ఎవరు చేయాల్సి పనినే వారు నిర్వర్తించాలనీ ఈ సందరరేగా హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ టోప్రో , డిఈ ఉపేందర్, పట్టణ ఎస్ హెచ్ ఓ గట్ల మహేందర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది తదిపరులు పాల్గొన్నారు.

# కర్నూలు బస్సు అగ్ని ప్రమాదం ఘటన మృతులకు ప్రగాఢ సానుభూతి

**● షాద్ నగర్ ఎస్సి బేడ బుడగ జంగం సంఘం అధ్యక్షులు తూర్పాటి వెంకటేష్**

**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 24:** హైదరాబాదు నుంచి బెంగళూరుకు ప్రయాణిస్తున్న ఒక ప్రైవేట్ ట్రావెల్ బస్సు కర్నూలు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో భాగంగా మంటలకు ఆహుతి కావడం దేశ ప్రజలందరినీ కలచివేసింది. వేకువజామున సుమారు ఉదయం 3 గంటల 30 నిమిషాలకు జాతీయ రహదారిపై జరిగిన ఈ దుర్ఘటనలో బస్సులోని 45 మంది ప్రయాణికులలో దాదాపు 25 మందికి పైగా సజీవదహనం కావడంపై షాద్ నగర్ ఎస్సి బేడ బుడగ జంగం సంఘం అధ్యక్షులు తూర్పాటి వెంకటేష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.**నిద్రలోనే నిష్క్రమణ: హృదయ విదారక దృశ్యం**ప్రమాదం జరిగిన సమయం తెల్లవారు జామున 3:30 గంటలు కావడంతో, ప్రయాణికులందరూ గాఢ నిద్రలో ఉన్నారు. నిద్రలోనే మృత్యువు ఒడికి చేరడం అనేది అత్యంత విషాదకరమైన పరిస్థితి అని తూర్పాటి వెంకటేష్ కన్నీటిపర్యంతమయ్యారు. మరణించినవారిలో చిన్న పిల్లలు కూడా ఉండటం ఈ దుర్ఘటన యొక్క తీవ్రతను, విషాదాన్ని మరింత పెంచింది. ఈ ఘోరంపై బస్సు యజమాన్యం పూర్తి బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. **సాంకేతిక లోపాలు, నిర్లక్ష్యంపై విమర్శలు** అధునాతన భద్రతా పరికరాలు, సాంకేతికతలు అందుబాటులో ఉన్న ప్రస్తుత కాలంలో కూడా ఇలాంటి ప్రాణాంతక ఘటనలు జరగడం పట్ల తూర్పాటి వెంకటేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రావెల్ బస్సులలో అత్యవసర సమయాల్లో మంటలను ఆర్పేందుకు ఉపయోగపడే కూలింగ్ గ్యాస్ సిలిండర్లను (లేదా అగ్నిమాపక పరికరాలు) అమర్చకపోవడం వల్లే ఇంతటి భారీ ప్రాణనష్టం సంభవించిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే గ్యాస్ విడుదలయ్యే ఏర్పాట్లు ఉంటే,



మంటలు వ్యాపించకుండా నివారించే అవకాశం ఉండేదని, కానీ బస్సు యాజమాన్యం ఆ భద్రతా చర్యలను విస్మరించడం వల్లనే ఈ ఘోరం జరిగిందని ఆయన ఆరోపించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఇలాంటి చర్యలు సరైనవి కాదని ఆయన ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.ఈ ఘోర ప్రమాదానికి బాధ్యులైన బస్సు యజమాన్యంపై, మరియు రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని షాద్ నగర్ ఎస్సి బేడ బుడగ జంగం సంఘం అధ్యక్షులు తూర్పాటి వెంకటేష్ డిమాండ్ చేశారు.ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు, ఒక్కొక్క కుటుంబానికి రూ. 25 లక్షల చొప్పున నష్టపరిహారం (ఎక్స్‌గ్రేషియా) చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలను అందించడంతో పాటు, వారికి తగిన ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.?ఈ దుర్ఘటన షాద్ నగర్ ఎస్సి బేడ బుడగ జంగం సంఘం తరఫున ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, మృతుల ఆత్మకు శాంతి కలగాలని వేంకటేష్ ఆకాంక్షించారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు రవాణా శాఖ నిబంధనలను కఠినతరం చేయాలని ఆయన సూచించారు.

# హనుమకొండలో టిబెటియన్ ఉలెన్ స్వెటర్ మార్కెట్

**● ముఖ్య అతిథులుగా నాయిని రాజేందర్ రెడ్డి, గుండు సుధారాణి,బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

**తొలి అక్షరం/హనుమకొండ:అక్టోబర్ 24:** హనుమకొండ అశోక హోటల్ ఎదురుగా పాత మున్సిపాలిటీ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన టిబెటియన్ ఉలెన్ స్వెటర్ మార్కెట్ ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,మేయర్ గుండు సుధారాణి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...టిబెటియన్ ఉలెన్ స్వెటర్ మార్కెట్ వరంగల్ నగరంలో ప్రతి సంవత్సరం శీతాకాలంలో ప్రజలకు మంచి నాణ్యత గల ఉలెన్ దుస్తులను అందిస్తూ ఒక ప్రత్యేక ఆకర్షణగా మారిందని తెలిపారు.టిబెటియన్ వ్యాపారులు దశాబ్దాలుగా వరంగల్ ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తున్నారని వారి ఉత్పత్తులు నాణ్యత,నమ్మకం కలగలిపినవిగా ఉన్నాయని అన్నారు.ప్రజలకు నేపాల్ టిబెటన్ వారు నాణ్యమైన ఉలెన్ తో తయారు చేసిన వివిద రకాల దుస్తులను చిన్న వారి నుండి పెద్దలకు ఉపయోగ పడే అన్ని రకాల దుస్తులను అతి తక్కవ ధరలకు అందించడం పట్ల ఎమ్మెల్యే వారిని అభినందించారు. నేపాలి టిబెటన్ రిఫ్యూజ్ హన్మకొండ వారికి ఎల్లవేళలా నీ సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని ప్రభుత్వపరంగా,వ్యక్తిగతంగా పేదలైన నేపాలి టిబెటన్ శరణార్థులకు సహాయం చేస్తానని,ప్రతి ఒక్కరు అదుకోవాలని ఈ శీతాకాల ఉలెన్ దుస్తులను ఏర్పాటు చేసిన టిబెటన్ మార్కెట్ను సందర్శణ చేసి హన్మకొండ ప్రజలు ఉపయోగించు కోవాలని పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. నేపాలి టిబెటన్ సంఘ హన్మకొండ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడతూ ప్రతి సంవత్సరం 6 నెలలు హన్మకొండలో ఉలెన్ తో తయారైన స్వెట్టర్స్,బెడ్ షీట్స్ వివిధ రకాల దుస్తుల వస్త్ర వ్యాపారం శీతాకాలం వరకు చేసుకొని తిరిగి మరల వారి వారి గ్రామాలకు వెళ్లి వ్యవసాయం చేసుకుంటారని ఇలాంటి వారికి మున్సిపాలిటీ కార్పొరేషన్,పోలీసులు,ప్రజలందరూ సహకరించాలని కోరారు. నేపాలీ టిబెటన్ యజమానులు అసోసియేషన్ హన్మకొండ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,కమిటీ సభ్యులు కలిసి ఎమ్మెల్యే ను,శాలువాలతో ఘనంగా సత్కరించారు. తరువాత టిబెటన్ సభ్యులు చేసిన నేపాలీ సాంప్రదాయ నృత్యం అందరిని అకట్టుకుందిఅలాగే స్థానిక ప్రజలు చిన్న వ్యాపారులను,






హస్తకళాకారులను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. మేయర్ గుండు సుధారాణి,టీపీసీసీ ప్రధాన కార్యదర్శిలు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఇ.వి.శ్రీనివాస్ రావు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్ నాయకులు బిల్ల రమణ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఎల్లారెడ్డి గూడ బస్తీలలో మాగంటి సునీతమ్మ ఎన్నికల ప్రచారం

**● ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి,ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి**

**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 24:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతమ్మతో కలిసి సోమాజిగూడ డివిజన్లో ఎల్లారెడ్డిగూడ బస్తీలలో ఇంట్టింటి ప్రచారం చేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మాట్లాడుతూ కెసిఆర్ గారి హయాంలో జరిగిన పథకాల అమలు, అభివృద్ధిని ఓటర్లకు వివరించి కారు గుర్తుకు ఓటేసి మాగంటి సునీతమ్మను గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ ప్రచారంలో మాజీ కార్పొరేటర్లు మహేష్ యాదవ్,శేఖర్,దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, ప్రదీప్ చౌదరి,అంజి బాబు,భూత్ ఇంచార్జిలు,స్థానిక నాయకులు బీఆర్ఎస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# షాద్‌నగర్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షుడిగా మొహమ్మద్ హబీబ్ ఉద్దీన్

## • టీబీబిపిఎస్‌ఎ నేషనల్ సెక్రటరీ రాజన్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేత





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 24:** తెలంగాణ బాడీ బిల్డర్స్ ఫిజిక్ స్పోర్ట్స్ అసోసియేషన్ (టీబీబిపిఎస్‌ఎ) ఆధ్వర్యంలో షాద్నగర్‌లో బాడీ బిల్డర్స్ అసోసియేషన్‌కు నూతన కమిటీని ఎన్నుకున్నారు. నియామక పత్రాలను అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీబీబిపిఎస్‌ఎ నేషనల్ సెక్రటరీ రాజన్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఏసప్ప, జూరీ జడ్జెస్ కమిటీ నేషనల్ బి.రమేష్, జనరల్ సెక్రటరీ గులాం ఫరీద్ మాట్లాడారు.షాద్ నగర్ టీబీబిపిఎస్‌ఎ అధ్యక్షుడిగా మొహమ్మద్ హబీబ్ ఉద్దీన్, వైస్ ప్రెసిడెంట్లుగా మహమ్మద్ అష్రఫ్, విజయ్ ఆచారి, మారం చంద్ర, ఖలీద్ ఖాన్ నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ ఖాదర్ జిలాని, జాయింట్ సెక్రటరీలుగా మహమ్మద్ అర్షద్ అలీ, సి.రమేష్ బాబు, మహమ్మద్ రఫీక్ అహ్మద్, మహమ్మద్ అక్రమ్ ఎంపికయ్యారు. కోశాధికారిగా ఎండి. అఖిబ్ హుస్సేన్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఎ.మధుకర్ రెడ్డి, మహమ్మద్ ఖాసిం, మహమ్మద్ రషీద్, మహమ్మద్ సలీమ్ ఖురేషి నియమించబడ్డారు.న్యాయ సలహాదారుగా మహమ్మద్ సమీరుద్దీన్, సాంకేతిక సలహాదారులుగా ఎండి. ఆసిఫ్, జి. మహేష్, మహమ్మద్ అబ్దుల్ కదీర్, మహమ్మద్ కాజా పాషా బాధ్యతలు చేపట్టారు. కార్యనిర్వాహక సభ్యులుగా మహమ్మద్ ముస్తాక్ హుస్సేన్, ఆగిరి కిరణ్ కుమార్, షేక్ నవాజ్, మహమ్మద్ జానీ, ఆర్. వెంకట్ రమణ, మహమ్మద్ ముజీబ్, మహమ్మద్ ముజమ్మిల్, మహమ్మద్ ఖుర్షీద్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మొహమ్మద్ హబీబ్ ఉద్దీన్ మాట్లాడుతూ...బాడీ బిల్డింగ్ మరియు ఫిజిక్ స్పోర్ట్స్‌లో యువతను ప్రోత్సహించడానికి మా కమిటీ అంకితభావంతో పనిచేస్తుంది. ఫిజికల్ ఫిట్‌నెస్‌ను మెరుగుపరచుకోవడానికి అవసరమైన శిక్షణా పద్ధతులు, డైట్ ప్లాన్‌లు, వర్క్‌ఔట్ టెక్నిక్‌ల గురించి మార్గదర్శకత్వం అందిస్తామని పేర్కొన్నారు.ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఖాదర్ జిలాని మాట్లాడుతూ...ప్రస్తుత సమాజంలో యువతకు ఫిజికల్ ఫిట్‌నెస్ అత్యంత అవసరం. మా అసోసియేషన్ ద్వారా వారిని ఈ దిశగా తయారు చేయడానికి అన్ని కొరికలు చేస్తాము. పికల్ ఫిట్‌నెస్ వంటి క్రీడల్లో యువత పాల్గొనేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.నేషనల్ సెక్రటరీ రాజన్ రెడ్డి మాట్లాడుతూ...పోలీస్ శాఖ, ఆర్మీ, పలు ప్రభుత్వ రంగ సంస్థల్లో బాడీ బిల్డింగ్ మరియు ఫిజిక్ స్పోర్ట్స్‌లో అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ రంగాల్లో రాణించడానికి మా యువతను సిద్ధం చేయడమే మా లక్ష్యం. ఈ అవకాశాల ప్రయోజనాలు, శిక్షణా పద్ధతులు గురించి వివరంగా తెలియజేస్తామని అన్నారు.జనరల్ సెక్రటరీ గులాం ఫరీద్ మాట్లాడుతూ...తెలంగాణలో 16 జిల్లాల్లో మా కమిటీలు పూర్తి చేశాము. ఇప్పుడు 17వది గా షాద్నగర్‌ను చేర్చుకున్నాము. రాష్ట్రవ్యాప్తంగా బాడీ బిల్డింగ్ క్రీడను విస్తరించడానికి మా కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.కొత్తగా నియమితులైన వారు మాట్లాడుతూ ... తమ వ్యక్తికి న్యాయం చేసే విధంగా నడుచుకుంటామని అదేవిధంగా క్షేత్రస్థాయి కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర కమిటీ సభ్యుల ఆదేశాలను గౌరవిస్తూ ఆచరణలో పెట్టేందుకు తమ వంతుగా శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బాడీ బిల్డర్లు, యువకులు, క్రీడా సంఘాల నాయకులు పాల్గొన్నారు. షాద్నగర్‌లో బాడీ బిల్డింగ్ క్రీడకు కొత్త ఊపిరి పోసేందుకు ఈ కమిటీ ప్రతిపత్తి చేస్తోంది. మరిన్ని డిస్ట్రిక్ట్ లెవల్ పోటీలు, వర్క్‌షాప్‌లు నిర్వహించి యువతను ప్రోత్సహించనున్నట్లు అధికారులు తెలిపారు.

# బస్సు దుర్గటన చాలా బాధాకరం

**మృతులకు ప్రగాడ సంతాపం**

**షాద్ నగర్ టిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జెట్ట రమేష్**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 24:** హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ కు చెందిన బస్ కర్నూల్ జిల్లా చిన్నటేకూరు వద్ద బైక్ ను ఢీకొని మంటలు చెలరేగడంతో బస్ దగ్ధమై, ఘోర అగ్నిప్రమాదం చోటు చేసుకున్న ఘటన తీవ్రంగా కలచివేసిందని అన్నారు.షాద్ నగర్ టిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జెట్ట రమేష్ ఈ దుర్ఘటన చాలా బాధాకరం ఈ ప్రమాద ఘటనలో 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని అలాగే భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని రకాలుగా భద్రతా ప్రమాణాలు ఉండేలా చర్యలు చేపట్టాలని రవాణా శాఖ వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

# ఏకైక కూతురు తలగురివి పెట్టిన వేళ కన్నీటి సముద్రంగా మారిన చిన్న ముప్పారాం

**గుండెపోటుతో ఆవుల పాపయ్య (35) ఆకస్మిక మృతి**

**శుక్రవారం గ్రామంలో జరిగిన అంత్యక్రియలు - వేదనతో తడిసిన వాతావరణం**

**ఏకైక కూతురు సౌమ్య తలగురివి పెట్టిన క్షణం - గ్రామస్తులు కళ్లతడి పెట్టారు**

**భార్య అనిత, కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు**


**బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు రాయలి ఉప్పలయ్య శ్రద్ధాంజలి ఘటించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు**





**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 24:** ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారంకు చెందిన ఆవుల పాపయ్య (35) గురువారం రాత్రి గుండెపోటుతో మరణించారు. ఆకస్మికంగా జరిగిన ఈ మరణం గ్రామాన్ని ముంచెత్తినట్లే వేదనలో ముంచేసింది. శుక్రవారం ఆయన పార్థివదేహాన్ని గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించగా, పాపయ్య ఏకైక కూతురు సౌమ్య తలగురివి పెట్టిన క్షణం గ్రామమంతా కన్నీటి సముద్రంగా మారింది. భార్య అనిత కన్నీరుమున్నీరై విలపించగా, బంధువులు, స్నేహితులు, గ్రామస్థులు పరామర్శించారు. పాపయ్య పార్థివదేహానికి బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు రాయలి ఉప్పలయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించారు.

# పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



**ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రంలోని పత్తిని విక్రయించండి**

**ఆరుగాలం శ్రమించి పండించిన పత్తి రైతులను దళారులు మోసం చేస్తున్నారు**

**సీసీఐ కేంద్రాల్లో కనీసం మద్దతు ధర క్వింటాల్ కు 8110/- ప్రభుత్వం ప్రకటించింది**

**పత్తి రైతులను దళారులు మోసం చేస్తే అధికారుల దృష్టికి తీసుకురండి**

**షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రథమ శ్రేణి కార్యదర్శి నిసాని శ్రీనివాస్**

**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 24:** పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సీసీఐ కొనుగోలు కేంద్రాలలో పత్తిని అమ్ముకొని ప్రభుత్వ ఇచ్చిన మద్దతు ధరను పొందాలని షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ నిషాని శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించే పండించిన పత్తిని దళారుల మాయమాటలకు మోసపోయి విక్రయించవద్దని అన్నారు. నియోజకవర్గంలో అక్కడక్కడ కొంతమంది పత్తి రైతులు ఇంటిదగ్గర నిల్వ చేసుకోవడానికి స్థలం లేక తక్కువ ధరకు పత్తిని అమ్ముకొని మోసపోతున్నారని తమ దృష్టికి వచ్చిందని దళారులు 5,6 వేలకు పత్తిని కొంటూ రైతులను మోసం చేస్తున్నారని ఎవరు వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోళ్లలో పత్తిని విక్రయించి ప్రభుత్వము అందిస్తున్న మద్దతు ధరను అందరూ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పత్తి అమ్మేందుకు రైతులు తప్పనిసరిగా కపాస్ కిసాన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని అందులోని స్లాట్ బుకింగ్ చేసుకొని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా 9 సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యాప్ కి సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే సమీప వ్యవసాయ విస్తరణ లేదా షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు.పత్తి కి ప్రభుత్వ కనీస మద్దతు ధర క్వింటాల్ ఒక్కంటి కి రూ.8110/- కలదు.పత్తి లో తేమ 8 శాతం లోపు ఉన్నప్పుడే కనీస మద్దతు ధర క్వింటాల్ ఒక్కంటికి రూ.8110/- లు చెల్లిస్తారు. తేమ శాతం పెరిగినచో కనీస మద్దతు ధర తగ్గుతుంది.ఒక వేల తేమ 9శాతం ఉన్నట్లయితే కనీస మద్దతు ధర 1శాతం తగ్గుతుంది అనగా రూ . 8028.90 , తేమ10శాతం ఉన్నట్లయితే కనీస మద్దతు ధర 2 శాతం తగ్గుతుంది అనగా రూ . 7947.80 , తేమ 11శాతం ఉన్నట్లయితే కనీస మద్దతు ధర 3 శాతం తగ్గుతుంది అనగా రూ.7866.70 , తేమ 12 శాతం ఉన్నట్లయితే కనీస మద్దతు ధర 4 శాతం తగ్గుతుంది అనగా రూ.7785.60 చెల్లిస్తారు.**సీసీఐ వారి పత్తి కొనుగోలు కేంద్రంలు** 1)రాఘవేంద్ర కాటన్ కార్పొరేషన్ , చిలకమర్రి గ్రామం, ఫరూక్ నగర్ మండలం2) దోడియా ఆగ్రో ఇండస్ట్రీస్, చిలకమర్రి గ్రామం, ఫరూక్ నగర్ మండలం3) గౌరవ్ ఇండస్ట్రీస్ , సోలిపూర్ గ్రామం, ఫరూక్ నగర్ మండలం4) తిరుమల ట్రేడింగ్ కంపెనీ, నందిగామ5) హరిహర జిన్నింగ్ , ప్రెస్సింగ్ ప్రైవేట్ లిమిటెడ్, నందిగామ6) తుల్జా భవాని కాటేక్స్, నందిగామ7) శ్యాం కాటేక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, పరిగి రోడ్డు, ఎలికట్ట గ్రామం8) శ్రీనివాస కాటన్ ఇండస్ట్రీస్ , వనంపల్లి గ్రామం, కొందుర్గు మండలం.9) సూపర్ కాటన్ జిన్నింగ్ మరియు ప్రెస్సింగ్ , వనంపల్లి గ్రామం, కొందుర్గు మండలంరైతులు తమ పత్తిని సీసీఐ వారి కొనుగోలు కేంద్రంలో సులభంగా అమ్మడానికి పూర్తి సమాచారం కోసం ఈ నంబరును 8897281111 ను మీయొక్క మొబైల్ ఫోన్ ( క్రాప బుకింగ్ లో అనుసంధానమైన )లో Save చేసుకొని వాట్సాప్ ద్వారా చాట్ చేసినట్లయితే పూర్తి సమాచారం లభిస్తుంది. ముందుగా (హాయ్ అని పోస్ట్ చేయండి)మీకు నచ్చిన భాషను సెలెక్ట్ చేసుకోవాలి. 1) మీకు ఎన్ని క్వింటాళ్ల పత్తిని అమ్మడానికి అర్హత ఉందో తెలుసుకోవచ్చును 2) ఏ ఏ మిల్లుల వద్ద పత్తి అమ్మడానికి ఎంతకాలం వేచి ఉండాలనో తెలుసుకోవచ్చును. 3) పత్తి అమ్మకాల వివరాలు తెలుసుకోవచ్చును 3) తక్పట్టి వివరాలు తెలుసుకోవచ్చును 4) రైతులకు చెల్లింపు వివరాలను తెలుసుకోవచ్చును 5) ఏదైనా సమస్య ఉన్నచో ఫిర్యాదు చేయవచ్చును.రైతుల సౌకర్యార్థం పత్తి కొనుగోలు సంబంధిత సేవలకై 18005995779 నంబరు ( టోల్ -ఫ్రీ) కు కాల్ చేయగలరు

# శబరిమల మహా పాదయాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

## • స్వాములకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 24:** కార్తీక మాసంలో అత్యంత పవిత్రమైన అయ్యప్ప మాలలు ధరించి మహా పాదయాత్రకు వరసగా రెండవసారి మహేశ్వరం మండలం రావిర్యాల గ్రామ స్వాములతో కలిసి బయలుదేరిన రాయికల్ గ్రామ అయ్యప్ప భక్తులు. ఈరోజు నందిగామ మండలంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఇరుముడి కట్టుకొని పాదయాత్రకు బయలుదేరిన స్వాములకు ఘన స్వాగతం పలికిన షాద్నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈరోజు నుండి దాదాపు 35 రోజులు మహా పాదయాత్రను చేపట్టినటువంటి అయ్యప్ప స్వాములు క్షేమంగా వెళ్లి, ఆ యొక్క అయ్యప్ప స్వామిని దర్శించుకొని తిరిగి క్షేమంగా ఇంటికి చేరుకోవాలని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆ యొక్క అయ్యప్ప స్వామి కృపా కటాక్షం ఉండాలని కోరుకున్నారు.అయ్యప్ప భక్తులకు స్వాగతం పలికిన సందర్భంలో దేవాలయ ప్రాంగణం ఘనంగా అలంకరించబడింది.పూలమాలలు, హారతులు, స్వామి భజనలతో కోలాహలంగా మారిన వాతావరణం భక్తి శ్రద్ధలతో నిండిపోయింది. రాయికల్, రావిర్యాల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ఇరుముడి సామగ్రిని తలపై ఘుజించి, "స్వామియే శరణం అయ్యప్ప" అంటూ నినాదాలు చేస్తూ పాదయాత్ర ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలి ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాయక్, మాజీ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి, రాయికల్ శ్రీనివాస్, రాజు నాయక్, మైనారిటీ నాయకులు ఎస్.డి. ఇబ్రహీం, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.అంతేకాకుండా, స్థానిక యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ సభ్యులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తులకు ఫలాలు, నీళ్లు, బిస్కెట్లు అందజేశారు. షాద్నగర్ నియోజకవర్గంలో అయ్యప్ప భక్తి సంప్రదాయం ఏటా ఈ విధంగా ఘనంగా జరుపుకుంటుండటం గమనార్హం. ఈ మహా పాదయాత్రలో పాల్గొన్న భక్తులకు కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని నాయకులు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా భక్తులు కూడా కాంగ్రెస్ నాయకుల ఆతిథ్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పిల్లల హాజరు శాతం పెంచాలి

## • సామ్, మామ్ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి • జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





**తొలి అక్షరం/మహబూబాబాద్ అక్టోబర్ 24:** అంగన్వాడి కేంద్రాలలో పిల్లల హాజరు శాతం పెంచాలనీ,సామ్, మామ్ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,అంగన్వాడి కేంద్రాలలో ఎడ్యుకేషన్, హెల్త్ న్యూట్రిషన్, సానిటేషన్ తదితర అంశాలపై ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలనీ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా వెల్ఫేర్ అధికారిని సబిత,లతో కలిసి జిల్లా లోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ శాఖ అంగన్వాడి సిడిపిఓలు, సూపర్ వైజర్స్ , టీచర్లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో (1435) అంగన్వాడి కేంద్రాలలో ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, హెల్త్, శానిటేషన్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు, సిబ్బంది హాజరు శాతం పక్కాగా గమనించాలని సూచించారు,జిల్లాలో సామ్ (188), మామ్ (840) లపై దృష్టి పెట్టాలని, అంగన్వాడి కేంద్రాలలో పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకుంటూ పౌష్టిక ఆహారం అందించాలని, ఉదయం 9, 10, 11, గంటలకు షెడ్యూల్ ప్రకారం ఆన్లైన్ ద్వారా హాజరు వివరాలను పరిశీలించాలని ఆదేశించారు,రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పోషణ పథకాలపై రూపొందించే కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని సూచించారు.కేంద్రాల ద్వారా అందించే పౌష్టిక ఆహారం కోడిగుడ్లు, బాలామృతం, రైస్, తదితర ఆహార పదార్థాలను పిల్లలు , గర్భిణీలు, బాలింతలకు క్రమం తప్పకుండా అందించాలని సూచించారు.పిల్లలకు బేసిక్ లెర్నింగ్ ఎడ్యుకేషన్ను పూర్తిస్థాయిలో అందించాలని అందుకు టీచర్లు ప్రత్యేకంగా దృష్టి సారించాలని అన్నారు, స్టడీ మెటీరియల్ పిల్లలకు పంపిణీ చేస్తూ ప్రాక్టికల్స్ విధానం ద్వారా వారి మేదస్సును వెలికితీయాలన్నారు.జిల్లా ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో కలిసి పిల్లల యొక్క ఆరోగ్య పరిస్థితులను షెడ్యూల్ ప్రకారం గమనిస్తూ ఉండాలని ఆయన ఆదేశించారు. హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ అందించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని సూచించారు.అంగన్వాడి సిడిపివోలు, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో పక్కాగా ప్రతి కేంద్రాలను తనిఖీ చేసి రిజిస్టర్ లను పరిశీలించి ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వెల్ఫేర్ అధికారిని సబిత, శిరీష, ఎల్లమ్మ, నీలోఫర్, కమల, లక్ష్మి, డాక్టర్ ప్రత్యూష, ఆస్పిరేషనల్ బ్లాక్ అధికారి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# దీనులను కాపాడేందుకే ప్రభుత్వాలు ఉండాలి

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**షాద్ నగర్‌లో సదరం కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**షాద్ నగర్‌లో ఇక వికలాంగులకు డిసేబిలిటీ ఐడీ కార్డుల జారీ**

**ఎమ్మెల్యే శంకర్ కృషిని అభినందిస్తూ భారీ సన్మానం**

**వికలాంగులకు ఏ కష్టం వచ్చినా వెంటనే ఆదుకుంటానని హామీ**

**నా రాజకీయ జీవితంలో దీనిని ఇప్పటికీ మర్చిపోను**





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 24:** విధి వంచితులను, దీనులను కాపాడేందుకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ఉందని అందుకే వారి కష్టాన్ని గుర్తించి వారు పడుతున్న ఇబ్బందులకు పరిష్కార మార్గాన్ని అన్వేషించి వికలాంగుల గుర్తింపు కార్డు కోసం సదరం విభాగాన్ని తన నియోజకవర్గంలో ఏర్పాటు చేసుకోవడం పట్ల ఎంతో ఆనందంగా ఉందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సదరం (యుడిఐడి) శిబిరాన్ని శుక్రవారం ఎమ్మెల్యే అధికారుల సమక్షంలో గొప్పగా ప్రారంభించారు. సదరం కార్యాలయం శాశ్వతంగా ఇక్కడే ఏర్పాటు చేయడం తన రాజకీయ జీవితంలో మర్చిపోలేని అనుభూతి అని ఎమ్మెల్యే అన్నారు. మనిషిలో అన్ని అవయవాలు ఉన్న వ్యక్తికి సాయం చేయడం వేరు అవయవలోపం ఉన్నవారికి దివ్యాంగులను సాయం చేయడం వేరని వీరికి సాయం చేస్తే ఆ భగవంతుడికి నేరుగా సాయం చేసినట్లేనని మానవసేవే మాధవసేవ అని శంకర్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ నగరంలో తప్ప ఈ సేవలు ఎక్కడ లభించవని ఇప్పుడు ఈ ప్రాంత ప్రజల కోసం సదరం క్యాంపు ఇక్కడే ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, అదేవిధంగా రంగారెడ్డి జిల్లా మహిళా సమాఖ్య ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలత, సెర్ప్ అధికారి దివ్య, స్థానిక వైద్యశాఖ అధికారులకు అందరికీ ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. వికలాంగులు తమ వికలాంగుల సర్టిఫికెట్ల గుర్తింపు కోసం ఎంతో విఆర్ ప్రయాసలకు ఓర్చి హైదరాబాద్ వెళ్లి ఆర్థికంగా నష్టపోయే వారిని ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని అన్నారు. **గత ప్రభుత్వ తీరుపై విమర్శలు** గత బిఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విమర్శలు గుప్పించారు. పట్టణంలో ఆసుపత్రి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయకుండా పేరుకే గొప్పలు చెప్పుకొని పోయారని ఆ తర్వాత కాంట్రాక్టర్ కు చిల్లి గవ్వ ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎంతో కష్టపడి వాటిని నిధులు సమకూర్చి ఆసుపత్రికి పూర్తి చేశామని ఎమ్మెల్యే అన్నారు. గొప్పలు చెప్పుకున్న సత్య హరిశ్చంద్రులు, మహనీయులు కొందరు వారి స్వార్థం కోసం ఆలోచించారే తప్ప ఆసుపత్రి నిర్మాణం కోసం గత పాలకులు చేసింది ఏమీ లేదని ఎమ్మెల్యే విమర్శించారు. **ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోండి..** వికలాంగుల కోసం డిసేబిలిటీ గుర్తింపు కార్డు కావాలనుకున్నవారు ఆన్లైన్లో తమ పేరు పూర్తి చిరునామాతో దరఖాస్తు చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా మహిళా సమాఖ్య ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలత అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె హాజరై మాట్లాడారు. సదరం క్యాంపులను అవసరమైన మేరకు వికలాంగులకు అందుబాటులో సేవలు ఉండే విధంగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని, ఇక వికలాంగులకు ఇలాంటి అవస్థలు గుర్తింపు కోసం ఉండవని అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన కృషి గొప్పదని రాష్ట్రస్థాయిలోనే ఇక్కడ ఏర్పాటు చేయడం ఆయన పట్టుదలకు శ్రమకు నిదర్శనమని శ్రీలత కొనియాడారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగానే వాటిని పరిశీలించి షాద్ నగర్ సెంటర్ కు స్లాట్ బుక్ అవుతుందని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఇక్కడే గుర్తింపు కార్డులు జారీ జరుగుతుందని అన్నారు. **ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు** నియోజకవర్గంలోని వికలాంగులకు ప్రత్యేకంగా సదర్ క్యాంపులు ఏర్పాటు చేసే విధంగా కృషిచేసిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వైద్య ఆరోగ్యశాఖ తరఫున డిప్యూటీ వైద్యశాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మి అభినందనలు తెలిపారు. ఇంత తొందరగా ఈ సదరం క్యాంపును ఇక్కడ ఏర్పాటు చేసి వికలాంగులకు అందుబాటులో ఉంచడంతో ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ తరఫున కూడా తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఆమె అన్నారు. **మా ఎమ్మెల్యే చేతలమనిషి** మా ఎమ్మెల్యే శంకర్ చేతల మనిషి అని ప్రజలకు అవసరాలకు అనుగుణంగా పాలన అందించడంలో సిద్ధహస్తులని షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ కొనియాడారు. సభలో ఎమ్మెల్యే కృషి పట్ల ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వికలాంగుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఎవరు అడగకపోయినా ఆయన సొంతంగా నిర్ణయం తీసుకొని ప్రభుత్వంతో మాట్లాడి ఎంతో మొండిపట్టుగా వ్యవహరించి ఈరోజు సదరం క్యాంపు శాశ్వతంగా ఇక్కడ ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని అభినందించారు. ప్రజాసేవకు పూర్తిగా అంకితమైన నాయకుల్లో వీర్లపల్లి శంకర్ అగ్ర గన్యులని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీలత తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీలత, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సదరం ఇంచార్జ్ డాక్టర్ విష్ణువర్ధన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ నేత కృష్ణారెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, గంద్రతి బాలరాజు గౌడ్, వెలుగు ఏపీఎం భగవంతు, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మహిళా సమాఖ్య నాయకురాలు అరుంధతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రఘునాయక్, మొహమ్మద్ ఇబ్రహీం, ముబారక్ అలీ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, శ్రీను నాయక్, లింగారెడ్డి గూడ అశోక్, సయ్యద్ ఖదీర్ , నందిగామ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు బస్సు ప్రమాదంపై షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిగ్భ్రాంతి

**● మృతులకు షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ తీవ్ర సంతాపం**




**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 24:** కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపిందనీ కర్నూలు బస్సు ప్రమాదంపై షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారికి ప్రభుత్వం తరఫున నియోజకవర్గ ప్రజల తరఫున దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మృతులకు సంతాపం తెలియజేశారు. ఈ ప్రమాదంపై ఎమ్మెల్యే శంకర్ స్పందిస్తూ మృతి చెందిన వారికి సంతాపం ప్రకటించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు జరిగిన ఘోర అగ్ని ప్రమాదం పట్ల ఆవేదన చెందుతూ ఇది బాధాకరమని అన్నారు. బస్సులో ప్రయాణిస్తున్న ఇరవై మంది సజీవ దహనమై ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర విషాదకరమని అన్నారు. మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని, ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరారు. మరణించిన వారి కుటుంబాలకు ఎమ్మెల్యే శంకర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదేవిధంగా ట్రావెల్స్ యాజమాన్యం కూడా ప్రయాణికుల సురక్షితం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం దీనిపై ప్రత్యేక నిఘా పెట్టిందని అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే విధంగా రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తదితరులు ట్రావెల్స్ రంగంలో ప్రమాదాలు సంభవించకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి సూచిస్తున్నారని పేర్కొన్నారు. కాగా.. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న కావేరి ట్రావెల్స్ బస్సు ఈరోజు (శుక్రవారం) తెల్లవారుజామున అగ్ని ప్రమాదానికి గురైంది. బస్సు పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందిన వెంటనే పోలీసులు, అధికారులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# కర్నూలులో ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనపై ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 24:** హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు జరిగిన ఘోర అగ్ని ప్రమాదం పట్ల బీఆర్ఎస్ నేత, మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులో ప్రయాణిస్తున్న ఇరవై మంది సజీవ దహనమై ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని, ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కర్నూలులో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని నవీన్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. 'హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురై 20 మందికి పైగా దుర్మరణం చెందటం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను.' అని ప్రకటన విడుదల చేశారు. ప్రమాదంలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని చెప్పారు.

# ఘనంగా ఎన్నారై దేవి రెడ్డి పద్మ- వీరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 24:** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన ఎన్నారై దేవి రెడ్డి పద్మ- వీరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు గ్రామస్తుల సమక్షంలో ఘనంగా జరిగినదిగ్రామస్తులు వాలంటీర్స్ దేవి రెడ్డి పద్మ- వీరేందర్ రెడ్డి దంపతులను సాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు ఈ కార్యక్రమంలోదేవి రెడ్డి వీరేందర్ రెడ్డి చిన్ననాటి స్నేహితులు మాంద్ర. సత్యనారాయణప్రోగ్రాం కోఆర్డినేటర్ తోలుపునూరి. చంద్రశేఖర్ ,బొడ్డుపల్లి .వెంకటేశం, గాదె. శోభారాణి, గాదె .కృష్ణ, జోగుల .సాయికుమార్, చింత. గిరిబాబు, తుర్కపల్లి. నరేష్, యాదవ్. అజయ్, గంప. నరేష్, మేడి .అరుణ్, బూడిద, గణేష్. ఉయ్యాల. స్టాలిన్, బోనగిరి ,లోకేష్. బూడిద .చింటూ, బూడిద. పవన్ తదితరులు పాల్గొన్నారు

# అన్నదాత సేద్యానికికి అండగా ఉంటాం..

**● పత్తి, వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. ● చిల్కమర్రి గ్రామంలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం.. ● కొత్త పేట పిఎసిఎస్ లో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ● మద్దతు ధరతో అన్నదాతలను ఆదుకుంటామని హామీ.. ● నాణ్యతల విషయంలో జాగ్రత్త తీసుకోవాలని సూచన..**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 24:** అన్నదాతకు ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుంది.. వారు పండించే పంటకు మద్దతు ధర ఉంటుంది.. చివరిదాకా అన్ని విధాల రైతులకు అండగా ఉండేది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం చిలకమర్రి గ్రామంలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన ప్రారంభించారు. అదేవిధంగా కేశంపేట మండలంలో కొత్తపేట గ్రామంలో పిఎసిఎస్ లో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అధికారులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమంలో పత్తిని ప్రస్తుతం 8110 కి క్వింటాలు చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే వరికి 2389 తో పాటు రూ. 500 బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఇక మొక్కజొన్న రూ. 2400 మద్దతు ధరగా నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. **నాణ్యత పాటించండి.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్** రైతులు ధాన్యం, పత్తి విషయంలో నాణ్యత పాటించి మంచి ధరలను అందుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. సన్నబియ్యానికి కూడా మంచి ధర ఉందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారం రోజుల లోపే డబ్బులు చెల్లించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. అనవసరంగా ఎవరో చెప్పిన మాటలు విని రైతులు ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకోకూడదని, ప్రభుత్వం ద్వారా మంచి ధర వస్తుందని వెల్లడించారు. అధికారులు ఎలాంటి సమస్య ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని రైతులకు మాత్రం ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. ముఖ్యమంత్రి రైతుల విషయంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, పూర్తిస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, ఇబ్రహీం, దామోదర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్వర్ణకార సంఘ సేవారత్న జక్కోజు కోటేశ్వర్ రావుకు ఘన సన్మానం



**- అన్ని సంఘాల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు -నిరుపమాన సేవలకు అభినందనలు**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం),అక్టోబర్24:** తెలంగాణ రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్, స్వర్ణకార సంఘ సేవలో సుదీర్ఘ అనుభవం కలిగిన జక్కోజు కోటేశ్వర్ రావు జన్మదిన వేడుకలు హనుమకొండ పట్టణంలో శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి.వివిధ సంఘాల నాయకులు, స్వర్ణకార వృత్తి ప్రముఖులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలకు హనుమకొండ బులియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కమలాకర్, హనుమకొండ జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు పనుగంటి శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ బ్రహ్మం, జెఎన్ఎస్ ఫ్రెండ్స్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ సోమ మాధవరావుల బృందం నేతృత్వం వహించింది.వారు కోటేశ్వర్ రావు తో కేక్ కట్ చేయించి, శాలువాతో సన్మానించి ఆయన నిరుపమాన సేవలను కొనియాడారు.ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని, సమాజానికి, స్వర్ణకార వృత్తికి మరింత సేవ చేసే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు.

**స్వర్ణకారుల కోసం 40 ఏళ్ల సేవ:** కోటేశ్వర్ రావు కేవలం ఒక వ్యాపారవేత్తగానే కాక, స్వర్ణకారుల సంక్షేమం కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయుడిగా గుర్తింపు పొందారు.40 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు ఆయన స్వర్ణకార సంఘం కోసం చేసిన సేవలు అపారం.రాష్ట్ర విభజనకు ముందు, సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వర్ణకార సంఘ ఉపాధ్యక్షులుగా మాజీ ప్రెసిడెంట్ కట్టా సత్యనారాయణ ఆచారితో కలిసి పనిచేశారు. ఈ నాలుగు దశాబ్దాల సేవలో, వృత్తి కళాకారుల సమస్యలను పరిష్కరించడంలో, వారి హక్కుల పరిరక్షణలో, సంఘాన్ని బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.తెలంగాణ రాష్ట్ర బులియన్ అసోసియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్గా ప్రస్తుతం కొనసాగుతూ..ఈ సేవలను మరింత ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకలు నిర్వహించిన ప్రతి ఒక్కరికీ జక్కోజు కోటేశ్వర్ రావు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏకశిల పార్క్ వాకర్స్ ఫ్రెండ్స్ విజయ్, దేవేందర్, కమలాకర్, ఎక్స్ సీఐ దశరథ రామ్ రెడ్డి, గవర్నర్ ఎల్లా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.